జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 6 సంచిక 327 | హైదరాబాద్, ఫిబ్రవరి 17 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00


## హైదరాబాద్‌లో డేటా రాయబార కార్యాలయాలను ఏర్పాటు చేయాలి..

### కేంద్ర ఆర్థిక మంత్రి కేటీఆర్ లేఖ



హైదరాబాద్ :ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు గురువారం లేఖ రాశారు. అంతర్జాతీయ డేటా రాయబార కార్యాలయాల ఏర్పాటు విషయంలో కేంద్ర మంత్రికి లేఖ రాశారు. ఇటీవల కేంద్రమంత్రి బడ్జెట్‌లో గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్- సిటీ (గిఫ్ట్‌సిటీ)లో డేటా రాయబార కార్యాలయాలను ఏర్పాటుకు ప్రతిపాదించారు. డేట రాయబార కార్యాలయాలన్నీ ఒకే చోటు చాకుండా వివిధ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని కోరుతూ.. ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేయడం వల్ల కలిగే నష్టాలను సైతం లేఖలో ప్రస్తావించారు. భూకంపాలు ఎక్కువ వచ్చే రాష్ట్రాల్లో గుజరాత్ ఉందని, అలాంటి ప్రాంతాల్లో డేటా ఎంబసీ కార్యాలయాలను ఏర్పాటు చేయడం వల్ల నష్టాలు కలుగుతున్నాయన్నారు. దేశంలోనే తక్కువ భూకంపాలు వచ్చే ప్రాంతాల్లో హైదరాబాద్ ఒకటని, ఈ ప్రాంతం డేటా సెంటర్ ఏర్పాటుకు అనువైన ప్రదేశం అని తెలిపారు. గుజరాత్ సరిహద్దును మరో దేశంతో పంచుకుంటున్నందు డేటా సెంటర్ల భద్రతకు ప్రమాదకరమని, ఎంబసీ కేంద్రాల కోసం స్థలాన్ని ఎంపిక చేసే సమయంలో క్లయింట్ల భద్రతను పరిగణలోకి తీసుకోవాలన్నారు. డేటా సెంటర్లకు హైదరాబాద్ ఆదర్శవంతమైన నగరమని, గ్లోబల్ డేటా సెంటర్ మేజర్లు తమ భారీ డేటా సెంటర్ల ఏర్పాటులో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుంచి మైక్రోసాఫ్ట్ అజూర్ వరకు రాష్ట్రం అనేక హైపర్ స్కేల్, ఎడ్జ్ డేటా సెంటర్లకు నిలయంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2016లో డేటా సెంటర్ పాలసీని తీసుకువచ్చిందని తెలిపారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు రాష్ట్రం అనువుగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు బడ్జెట్ ప్రతిపాదనలను సవరించాలని కేంద్రమంత్రిని కోరారు.

## పార్లమెంట్‌లో సరైన ప్రకటనే చేశా..



ఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి:బీజేపీ సభ్యుల నోటీసుపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లోక్‌సభ సెక్రటేరియట్‌కు వివరణాత్మక సమాధానం ఇచ్చారు. పార్లమెంట్‌లో తాను మాట్లాడిన ప్రకటన సరైందే అని ఆయన సమర్థించుకున్నారు. ఇదే విషయాన్ని సోమవారం నాటి వాయనాడ్ బహిరంగసభలో కూడా రాహుల్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆయన తన సమాధాన పత్రాన్ని లోక్‌సభ సచివాలయానికి పంపించారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 7 న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా.. హిండెన్‌బర్గ్-అదానీ అంశాన్ని లేవనెత్తి ప్రధాని మోదీపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. మోదీతో అదానీ ఉన్న ఫొటోను సభలో ప్రదర్శించారు. దీనికి ఎన్‌డీఏ సభ్యులు తీవ్ర అభ్యంతరపెట్టారు. అనంతరం రాహుల్ వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు. దీనికి సంబంధించి బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును కేంద్ర మంత్రి లోక్‌సభ సెక్రటేరియట్‌కు పంపించారు. దాంతో లోక్‌సభ సెక్రటేరియట్ సమాధానం కోరుతూ రాహుల్‌కు ఈ నెల 10 న నోటిసు పంపింది. లోక్‌సభలో తాను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకునేలా రాహుల్ వివిధ చట్టాలను ఉటంకిస్తూ అనేక పేజీల్లో వివరణాత్మక సమాధానం ఇచ్చారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. సోమవారం వాయనాడ్‌లో జరిగిన సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ, సభలో చర్చ సందర్భంగా చేసిన పలు వ్యాఖ్యలను తన ప్రసంగం నుంచి తొలగించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. పార్లమెంటు కార్యకలాపాల రికార్డుల నుంచి తొలగించిన తన ప్రతి వ్యాఖ్యల గురించి లోక్‌సభ స్పీకర్‌కు రాసిన లేఖలో సమాచారం, ఆధారాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకుడొకరు చెప్పారు. తాను మాట్లాడిన మాటలన్నీ సరైనవే అని రాహుల్ సమాధానం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

## కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌ను సందర్శించిన పంజాబ్ సీఎం



సిద్దిపేట ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌ను పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ అధికారులతో కలిసి సందర్శించారు. కొండపోచమ్మ సాగర్ సంప్ ను పరిశీలించారు. అదేవిధంగా సీఎం భగవంత్ మాన్ కు కాలేశ్వరం ప్రాజెక్టు తీరును రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రంజత్ కుమార్ వివరించారు. కొండపోచమ్మ ప్రాజెక్ట్ వద్ద కలియ తిరిగి ప్రాజెక్టు నిర్మాణం అద్భుతంగా ఉందని పంజాబ్ సీఎం కితాబిచ్చారు.

## త్రిపురలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్




త్రిపుర,ప్రజాపాలన ప్రతినిధి: ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. 60 అసెంబ్లీ స్థానాలకు జరిగిన పోలింగ్‌లో మొత్తం 81.10 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ ఎన్నికల్లో మొత్తం 259 మంది అభ్యర్థులు బరిలోకి దిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. 2018లో అధికారంలోకి వచ్చిన బీజేపీ మళ్లీ అధికార పీఠాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది. మరోవైపు దశాబ్దాల వైరాన్ని పక్కనపెట్టి ప్రతిపక్ష సీపీఎం ఈసారి కాంగ్రెస్‌తో జట్టుకట్టి బీజేపీని గద్దె దించుతామని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మార్చి 2న ఫలితాలు వెలువడనున్నాయి.



## టీవీ ఛానెల్స్‌పై నిషేధం పెట్టింది బీఆర్‌ఎస్సే: కిషన్ రెడ్డి

హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి::బీబీసీపై ఐటీ దాడులతో దేశ ప్రతిష్ట దిగజార్చుతున్నారన్న హరీష్ రావు వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తాము ఎవరిపైనా దాడులు చేయడం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి తాము పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. గతంలో రాష్ట్రంలో టీవీ ఛానెల్స్ పై నిషేధం పెట్టిన ఘనత బీఆర్ఎస్సేదేనని గుర్తు చేశారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో దేశ పర్యటక రంగంలో కొత్త మార్పులు తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి చెప్పారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ఈ రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామని కిషన్ రెడ్డి చెప్పారు.

## సమీకృత మార్కెట్లు సూపర్..!



హైదరాబాద్ప్రజాపాలన ప్రతినిధి: ప్రజల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీతో పాటు కార్పొరేషన్లలో సకల హంగులతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పట్టణాల్లో ఎలాంటి వసతులు లేని ఖాళీ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, మురుగు కాల్వలపై కూరగాయలు, మటన్, చికెన్, చేపలను అపరిశుభ్ర వాతావరణ పరిస్థితుల్లో విక్రయిస్తున్న సందర్భాలున్నాయి.

## ఐదు ట్రిలియన్‌లపై జోకులొద్దు

### కేసీఆర్ కి నిర్మలా సీతారామన్ కౌంటర్



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ - ఐదు ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని నిర్మలా సీతారామన్ అన్నారు. ఇలాంటి విషయాలపై జోకులు వద్దని అన్నారు. 2014లో తెలంగాణకు 60వేల కోట్లుగా ఉన్న అప్పు.. ఇప్పుడు 3 లక్షల కోట్లు ఎలా అయ్యిందని ఆమె ప్రశ్నించారు. హైటెక్ సిటీలోని నొవోటెల్?లో కేంద్ర బడ్జెట్ పై దూరదర్శన్ ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్న నిర్మలా సీతారామన్ 2014 నుండి ఇప్పటివరకు కేంద్రం నుండి తెలంగాణ ప్రభుత్వానికి లక్షా 39వేల కోట్లు గ్రాంట్ రూపంలో వచ్చాయని వివరించారు గణాంకాలు ప్రాజెక్టులు చూసుకొని మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి సూచించారు . కొత్త మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే మెడికల్ కాలేజీలున్న ఖమ్మం, కరీంనగర్ పేర్లను కేంద్రానికి పంపారని ఆమె వ్యాఖ్యానించారు. అందుకే వాటిని తిరస్కరించామని చెప్పారు. తెలంగాణలో ఏ జిల్లాలో మెడికల్ కాలేజీలు ఉన్నాయో కేసీఆర్ తెలియదని ఎత్తి పొడిచారు.. రాష్ట్ర ప్రభుత్వం నుండి సరైన డేటా ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు నో డేటా అవైలబుల్ అని ఎవరికి వర్తిస్తుందో ఆలోచించుకోవాలని కౌంటర్ ఇచ్చారు.







## నవరత్నాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి చేరాలని ఆశయంతో జగన్ శ్రమిస్తున్నారు



గుంటూరు ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా నవరత్నాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి చేరాలని ఆశయంతో అహర్నిశలు పనిచేస్తూ, పథకాలలో ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లో వేస్తున్నారని అందుకే ఆ పథకాలకు ప్రజాదరణ విపరీతంగా వస్తుందని గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ముస్తఫా అన్నారు. గురువారం పట్టణంలోని 55 డివిజన్లో బుచ్చయ్య తోట ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డివిజన్ కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్ అయినశెట్టి కనక దుర్గారావు శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకొని, వారికి ఇంకా మరింత చేరువుగా పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించే విధంగా పాఠశాలలను పునర్నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు తరగతి గదులను పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నూరి ఫాతిమా డివిజన్ కన్వీనర్ పులిపర్తి రమణయ్య వై ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు స్వామి బూతుపరులు పెద్ద ఎత్తున పాల్గొనికార్యక్రమాన్నిజయప్రదం చేశారు.

## ప్రభుత్వ అసమర్ధతతోనే మహిళలపై దారుణాలు



నరసాపురం, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :తాడేపల్లి కేంద్రంగా గంజాయి, డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరగడం, రాష్ట్రంలో మాదక ద్రవ్యాలకు యువతను బానిసల్ని చేయడం వల్లే మహిళలపై అత్యాచారాలు పెరిగాయని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో ఆంధురాలైన యువతిని గంజాయి, బ్లేడ్ బాచ్ అత్యంత కిరాతకంగా వేధించి హతమార్చడం జగన్ రెడ్డి అసమర్ధ పాలనకు, శాంతి భద్రతల వైఫల్యానికి నిదర్శనం కాదా అని ఆమె ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలనే మహిళలపై నేరాలు పెరిగి పోతున్నాయిని ముఖ్యమంత్రి కట్టుదిట్టమయిన భద్రత మధ్య ఉంటే సరిపోతుందా రాష్ట్రంలో మహిళలకు రక్షణ అవసరం లేదా తన ఇంటి సమీపంలో ఇంత దారుణం జరిగినా ముఖ్యమంత్రి, డిజిపి ఎందుకు స్పందించలేదని హోం మంత్రి కూడా సరియైన రీతిలో స్పందించ లేదని ఆమె విమర్శించారు. మద్య నిషేధంపై మాటతప్పిన జగన్ రెడ్డి డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువతను బానిసల్ని చేయడం వల్లనే మహిళలపై అత్యాచారాలు పెరిగి పోతున్నాయని మహిళలకు కష్టమొస్తే గన్ కంటే ముందు జగన్ వస్తాడన్న రోజా ఎక్కడని ఆమె ప్రశ్నించారు. స్వతహాగా నేరస్థుడయిన జగన్ రెడ్డి తన పార్టీలో నేరస్తులకు, రేపిస్టులకు రాజకీయ పునరావాసం కల్పిస్తున్నారని అతని మెప్పు పొందాలంటే బరితెగించాలనే అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు రాబట్టే అరగంట, గంట, న్యూడ్ వీడియోలతో పోరంబోకులు పెట్రేగి పోతున్నారని విమర్శించారు. ఆడ బిడ్డలకు అండగా నిలవాల్సిన మహిళా కమిషన్ వైసిపి అనుబంధ సంస్థగా మారిందని ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వైసిపి అధికార ప్రతినిధిగా వ్యవహరించడం దుర్మార్గమని ఘటన జరిగినప్పుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్ధికసహాయం ప్రకటిస్తే మహిళా కమిషన్ బాధ్యత తీరిపోయినట్లా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికయినా జగన్ రెడ్డి నిర్లక్ష్యం వీడి మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న కిరాతకుల్ని శిక్షించడం ద్వారా మరోసారి ఇలాంటి దారుణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో మహిళల చేతుల్లో పరాభవం తప్పదని డాక్టర్ రాజలక్ష్మి స్పష్టం చేశారు.

## కోటప్పకొండలో నిత్య అన్నదాన మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ శివ శంకర్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 16 (ప్రజా పాలన ప్రతినిధి): కోటప్పకొండ పై త్రికోటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు గత కొంత కాలం నుంచి నిత్యాన్నదాన కార్యక్రమం దేవస్థానం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా రావడం జరుగుతుంది.అన్నదాన మండపాన్ని నిర్మించేందుకు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , ఆలయ అధికారి వేమూరి గోపి సంకల్పించారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన తేళ్ల శ్రీధర్ తేళ్ల సుధీర్ లను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని సంప్రదించగా వారు సుముఖత వ్యక్తం చేస్తూ అన్నదాన మండపాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు.నేడు ఏకాదశి పురస్కరించుకొని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ వారి చేతుల మీదుగా దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు షెడ్ నిర్మాణం, టోర్నమెంటరీ రూమ్స్, గెస్ట్ హౌస్ రూమ్స్, నిత్య అన్నదాన మండపం పలు ప్రారంభోత్సవం చేశారు.అనంతరం కాకాని గ్రామంలో ప్రభ కు ప్రత్యేక పూజలు నిర్వహించి ట్రాక్టర్ నడిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివరాత్రికి టూరిజం ప్యాకేజీ

హైదరాబాద్, ఫిబ్రవరి 16, :తెలంగాణలోని ప్రముఖ శైవ క్షేత్రాల సందర్శన కోసం వెళ్లే భక్తులకు టూరిజం శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. వివిధ ప్రాంతాల నుంచి ఆలయాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందిస్తోంది. శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం వెళ్లాలనుకునే వారి కోసం టూరిజం టూర్ ప్యాకేజీలను అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ఈ టూర్ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఏసీ బస్సు ద్వారా శ్రీశైలం టూర్ ప్యాకేజీని అందిస్తోంది. ఇది రెండు రోజుల పాటు సాగుతుంది. మొదటి రోజు ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి నేరుగా సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. శ్రీశైల సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించుకున్న అనంతరం.. మల్లికార్జున స్వామి దర్శనం ఉంటుంది. రెండో రోజు పాతాళ గంగ, పాలధార, పంచధార, శిఖరం, ఆనకట్టలను రోప్‌వే ద్వారా సందర్శిస్తారు. ఆ తర్వాత తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది. రాత్రి 7 గంటలకు హైదరాబాద్ చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది. ఈ టూర్ ప్యాకేజీ ధర పెద్దలకు రూ.2400, పిల్లలకు రూ.1920.కాళేశ్వరం వన్ డే టూర్ ప్యాకేజీని అందిస్తుంది. ఉదయం 5 గంటలకు బయలుదేరి 8 గంటలకు వరంగల్‌లోని హోటల్‌కు చేరుకుంటుంది. అల్పాహారం తర్వాత రామప్పలోని రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత మేడిగడ్డ బ్యారేజీ, కానేపల్లి పంప్ హౌస్‌లను సందర్శించవచ్చు. సాయంత్రం 4 గంటలకు కాళేశ్వర ఆలయ దర్శనం ఉంటుంది. ఆ తర్వాత తిరుగు ప్రయాణం ప్రారంభమవుతుంది. రాత్రి 11 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ టూర్ ప్యాకేజీ శనివారం, ఆదివారం అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీ ధర పెద్దలకు రూ.రూ.1850. పిల్లలకు రూ.1490వేములవాడకు వన్ డే టూర్ ప్యాకేజీని అందిస్తోంది. ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరతారు. కొమురవల్లి మల్లికార్జున స్వామి ఆలయ సందర్శన అనంతరం.. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని కొండగట్టుకు వెళ్తారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన తర్వాత తిరుగు ప్రయాణం స్టార్ట్ అవుతుంది. రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. ఈ టూర్ ప్యాకేజీ శనివారం, ఆదివారం అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీ ధర పెద్దలకు రూ.1200. పిల్లలకు రూ.960.

# శ్రీశైలంలో విశేష పూజలు

శ్రీశైలం:ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం లో హాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన గురువారం స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపారు. సాయంకాలం పుష్పపల్లకీ సేవ, లోక కల్యాణం కోసం రుద్రహోమం, చండీహోమం, జపాలు, పారాయణలు జరిపారు. తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం జరిగింది. ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద, పుష్కరిణి వేదిక వద్ద, శివదీక్షా శిబిరాల వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# క్యాపిటల్ కహానీకి ఫుల్ స్టాప్ ఎప్పుడు

విజయవాడ, ఫిబ్రవరి 16, :రాజధాని వ్యవహారం సర్దుమణిగింది అనుకున్న ప్రతిసారీ ఏదో రూపంలో రాజుకుంటూనే ఉంది. తాజాగా బెంగళూరులో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కేపిటల్ సిటీపై చేసిన వ్యాఖ్యలు ఈసారి దుమారాన్ని రేపుతున్నాయి. కర్నూలు, గుంటూరు రాజధాని కాదని.. విశాఖపట్నం రాజధానిగా నిర్ణయించామన్నారు బుగ్గన. వెంటనే లైన్‌లోకి వచ్చిన విపక్షాలు అంటే మూడు రాజధానులు కూడా మీ విధానం కాదా అంటూ విమర్శల బాణాలు ఎక్కుపెట్టాయి. మా విధానం మూడు రాజధానులే చట్టం కూడా తీసుకొస్తామని సజ్జల రామకృష్ణారెడ్డి క్లారిటీ ఇచ్చేశారు. అయినా సవాళ్లు మాత్రం కొనసాగుతున్నాయి.మూడు రాజధానులే మా విధానం అని బిల్లు పెట్టినప్పుడు.. అనంతరం సాంకేతిక కారణాలతో వికేంద్రీకరణ చట్టం రద్దు చేసినప్పుడు గంటల కొద్దీ అసెంబ్లీలో ప్రసంగించిన ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ లేటెస్టుగా బెంగళూరులో చేసిన హాట్ కామెంట్స్ ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది.త్రీ కేపిటల్స్ సమాచారలోపమని.. రాజధానిగా విశాఖనే నిర్ణయించామని బుగ్గన చెప్పిన ఒక్క మాటను ఏపీలోని విపక్షాలు ఆయుధంగా మలుచుకున్నాయి. ఇంతకాలం మూడు రాజధానులు అంటూ మూడు ప్రాంతాల్లో చెప్పిన వైసీపీ తన విధానంపైనా మడమతిప్పిందా అంటూ నోటికి పనిచెప్పారు. విశాఖ రాజధాని ఎవరూ కోరుకోవడం లేదంటున్న లెఫ్ట్ తో పాటు జనసేన పార్టీలు వైసీపీకి ఓపెన్ సవాల్ విసిరాయి.విధానం మారలేదు.. మూడు రాజధానులపై మా నినాదం కూడా మారదు అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన సజ్జల.. మంత్రి బుగ్గన మాటలను సరిగ్గా అర్థం చేసుకోలేదన్నారు. మీరు సవాళ్లు చేయడం ఏంటి.. తమ ఎన్నికల అజెండాలో రాజధాని అంశం కూడా ఉంటుందని స్పష్టత ఇచ్చింది వైసీపీ. అంతేకాదు కోర్టు తీర్పులకు అనుగుణంగానే సీఎం విశాఖ వెళతారంటూ కూడా స్పష్టత ఇచ్చింది వైసీపీ.ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న రాజధాని వ్యవహారం రాజకీయ పార్టీలకు ఆహారంగా మారింది. కేపిటల్ కహానీ సజీవంగా ఉంచి ఎంతోకొంత లబ్ధి పొందే ప్రయత్నంలో అన్ని పార్టీలున్నాయా? అనే విషయం తేలాల్సి ఉంది.

# మానసిక వికలాంగరాలిపై అత్యాచారం

చెన్నై, ఫిబ్రవరి 16, : ప్రస్తుత సమాజంలో కొందరు అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. మహిళల పట్ల కనీసం కనికరం లేకుండా ప్రవర్తిస్తున్నారు. కామవాంఛను తీర్చుకోవడం కోసం దిగజారి నేరాలకు పాల్పడుతున్నారు. అనాధాశ్రమం అని పెట్టి అబలలపై నిర్వాహకులు అత్యాచారాలకు పాల్పడిన అత్యంత అమానుషమైన ఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. అనాధాశ్రమంలోని మానసిక వికలాంగ, భర్త కోల్పోయిన మహిళలపై వరుసగా అత్యాచారాలు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.లొంగని మహిళలను సంకెళ్లతో కట్టేసి వారిపైకి కోతులను ఉసిగొల్పి కరిపించారు. ఈ దారుణ ఘటన తమిళనాడు రాష్ట్రం విల్లుపురం జిల్లాలో చోటుచేసుకుంది. గుండల పులియూర్ గ్రామంలో ఉన్న అన్బు జ్యోతి అనాధాశ్రమంలోని మానసిక వికలాంగ మహిళలకు మత్తుమందిచ్చి రాడ్లతో దాడి చేసి నిర్వాహకులు అత్యాచారం చేశారు. ఆశ్రమంలో ఉన్న 142లో పురుషులు109 ఉంటే మహిళల 33 మంది.. వారిలో ప్రస్తుతం 16 మంది మిస్సింగ్ అయినట్లు గుర్తించిన రెవెన్యూ, పోలీసు అధికారులు గుర్తించారు. తనకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేయడమేకాకుండా, ఇనుప సంకెళ్లతో కట్టేసి కోతులతో కరిపించారని ఒడిశాకు చెందిన మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసు, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. ఆశ్రమంలోని వారిని అధికారులు ఆసుపత్రికి తరలించారు. అక్రమాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో నిందితులను కఠినంగా శిక్షించాలని మానవ హక్కుల సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# 16 నుంచి అగ్నివీరుల దరఖాస్తులు

హైదరాబాద్, ఫిబ్రవరి 16,:ఆర్మీలో అగ్నివీరుల నియామకానికి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 2023–24 కు సంబంధించి ఫిబ్రవరి 16 నుంచి అగ్నిపథ్ పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల సమర్పణకు మార్చి 15 తుదిగడువు. అనంతరం ఏప్రిల్ 17 నుంచి ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత రాత పరీక్షలు ఉంటాయి. వీటిలో అర్హత సాధించిన వారికి శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థుల వడపోత అనంతరం నాలుగేళ్ల కాలానికి అగ్నివీరులను ఎంపిక చేస్తారు. అభ్యర్థులు ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరింది.

ఆర్మీ రిక్రూట్‌మెంట్– అగ్నిపథ్ స్కీమ్

1) అగ్నివీర్ జనరల్ డ్యూటీఅర్హత: 45 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణత ఉండాలి. ఒక్కో సబ్జెక్టులో కనీసం 33 శాతం మార్కులు ఉండాలి. లైట్ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. వయోపరిమితి: 17.5 – 21 సంవత్సరాల మధ్య ఉండాలి.

2) అగ్నివీర్ టెక్నికల్

అర్హత: 50 శాతం మార్కులతో ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలి. ఒక్కో సబ్జెక్టులో కనీసం 40 శాతం మార్కులు ఉండాలి. లేదా పదోతరగతితోపాటు రెండేళ్ల ఐటీఐ/ మూడేళ్ల డిప్లొమా అర్హత ఉండాలి.వయోపరిమితి: 17.5 – 21 సంవత్సరాల మధ్య ఉండాలి.

3) అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ (టెక్నికల్)

అర్హత: 60 శాతం మార్కులతో ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలి. ఒక్కో సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు ఉండాలి. వయోపరిమితి: 17.5 – 21 సంవత్సరాల మధ్య ఉండాలి.

4) అగ్నివీర్ ట్రేడ్స్‌మ్యాన్ (10వ తరగతి ఉత్తీర్ణత)

అర్హత: పదోతరగతి విద్యార్హత ఉండాలి. ఒక్కో సబ్జెక్టులో కనీసం 33 శాతం మార్కులు ఉండాలి. వయోపరిమితి: 17.5 – 21 సంవత్సరాల మధ్య ఉండాలి.

5) అగ్నివీర్ ట్రేడ్స్‌మ్యాన్ (8వ తరగతి ఉత్తీర్ణత)

అర్హత: 8వ తరగతి విద్యార్హత ఉండాలి. ఒక్కో సబ్జెక్టులో కనీసం 33 శాతం మార్కులు ఉండాలి. వయోపరిమితి: 17.5 – 21 సంవత్సరాల మధ్య ఉండాలి.

## 4 వందల బియ్యం బస్తాలు సీజ్ చేసిన అధికారులు



పొన్నూరు ఫిబ్రవరి16( ప్రజాపాలన ప్రతినిధి) : పొన్నూరు శివారు ఎన్నారై రైస్ మిల్ లో గురువారం అర్బన్ సీఐ. బాబి, పొన్నూరు సివిల్ సప్లై అధికారిణి భువనేశ్వరి ముక్కుమ్మడిగా దాడులు నిర్వహించారు. మిల్లులో అనధికారికంగా ఉన్న 4 వందల బియ్యం బస్తాలను గుర్తించారు. రేషన్ బియ్యం గా అనుమానిస్తున్న అధికారులు మిల్లు యజమాని వెంకటస్వామి ని విచారించగా పొంతనలేని సమాచారం ఇవ్వటంతో అధికారులు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టిన సీఐ కే.సతీష్



నందిగామ ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధిఅంబా రుపేట వై జంక్షన్ వద్ద మిట్ట మధ్యాహ్నం ఎండను సై తం కూడా లెక్కచేయకుండా ప్రయాణికు లు భద్రత ధ్యేయంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా క్రేన్ సహా యంతో సిఐ సతీష్ ఎస్ఐ పండు దొర పోలీస్ సిబ్బం ది తో కలిసి సిమెంట్ డివైడర్లు దగ్గరుండి రోడ్డుకు ఇ రువైపులా ఏర్పాటు చేశారు అదేవిధంగా రోడ్డు మర మ్మత్తులు చేయించారువాహనాలకు ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రయాణికుల రక్షణ కోసం కార్మికుల్లా మారిన సిఐ సతీష్ పోలీస్ సిబ్బంది సేవల కు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, రోడ్డుపై వెళ్తున్న వా హనదారులు ఆగి మరి రోడ్డు డివైడర్లు ఏర్పాటు చే స్తున్న సిఐ సతీష్ కు అభినందనలు తెలిపారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహా కుంభాభిషేకంలో అంబేద్కర్ స్టార్ కృష్ణ



ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి: పాపానాయుడుపేటలో నూతనంగా వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా అభిషేకం మహోత్సవంలో భాగంగా అంబేద్కర్ స్టార్ కృష్ణ దంపతులు పాల్గొన్నారు18వ తేదీ మహాశివరాత్రి రోజు పర్వదినాన అన్నదానముకు విరాళంగా 11,111 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శివుని ఆశీస్సులు పొందగలరని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మంచాల చంద్రశేఖర్



నందిగామ ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని శాసనమండలి సభ్యుల కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని నంది గామ వైసిపి మండల పార్టీ కన్వీనర్ గా నూతనంగా ఎంపికైన మంచాల చంద్రశేఖర్ మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతోసత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు - కార్యకర్తలను, సచి వాలయ కన్వీనర్లు, గృహ సారథులను కలుపుకొని స మన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చే యాలని సూచించారు, రానున్న ఎన్నికల్లో వైయ స్సా ర్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో రాఘవపురం గ్రామ స ర్పంచ్ పెసరమల్లి సురేష్, మండల పార్టీ మాజీ కన్వీ నర్ శివ నాగేశ్వరరావు, పలువురు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ కేతినేని ఇందు

### గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో బోడిపూడి వేణుమాధవ్



బోనకల్, ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోనే మోటమర్రి గ్రామంలో జిల్లా పరిషత్ గ్రాంట్, ఎంపీటీసీ గ్రాంట్ క్రింద మంజూరైన సీసీ రోడ్లకు మోటమర్రి సర్పంచ్ కేతినేని ఇందు గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో పూర్తి చేసిన చేసి రోడ్లను, డ్రైనేజీ పనులను ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్ సందర్శించారు. అనంతరం మోటమర్రి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, రావినూతల, చిరునోముల, బోనకల్, బ్రాహ్మణపల్లి గ్రామాలలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు నీరు పట్టే విధానాన్ని ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న నర్సరీలలో ఆ గ్రామాలకు అవసరమైన మొక్కలను పూర్తిస్థాయిలో పెంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీ ఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు నల్లబెల్లి రఘు, గుడికందుల కోటేశ్వరరావు, జొన్నలగడ్డ అశోక్ కుమార్, బంధం అర్జున్, దామల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలి




జన్నారం,ఫిబ్రవరి 16, ప్రజాపాలన: మండలంలోని ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశం విశ్రాంతి సమయంలో నీడను సౌకర్యం ఏర్పాటు చేయాలని మంచిర్యాల డిఆర్డిఏ పిడి శేషాద్రి అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో సర్పంచులు వారి వారి గ్రామంలోని ఉపాధి హామీ పనులను ప్రారంభించ చేయవలసిందిగా ఆయన తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ కుటుంబలలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డ్ అందజేయాలన్నారు. మండలంలోని గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు వీలైనంత తొందరలో ఉపాధి హామీ పనులను అందరికీ కల్పించాలని ఆయన సూచించారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవీందర్ సర్పంచ్ జాడిగంగాధర్ కూలీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం




జన్నారం, ఫిబ్రవరి 16, ప్రజాపాలన: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పోటీలు నిర్వహించామని ఎంఈఓ విజయ్ కుమార్ అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలంలోని 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో ఇద్దరు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు మంచిర్యాల జిల్లా స్థాయిలో ఈనెల 22న పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా సమిష్టిగా కృషి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి: ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిర్దేశిక లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కంటి వెలుగు, పోడు భూములు, 58, 59, 76, 118 ప్రభుత్వ జి.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, తెలంగాణకు హరితహారం, రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పరిధిలో చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రానున్న వేసవి కాలం దృష్ట్యా శిబిరాలకు హాజరయ్యే ప్రజల కోసం త్రాగునీరు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచడంతో పాటు కూర్చునేందుకు నీడ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. శిబిరాలకు హాజరైన ప్రజలకు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఫలితాల ఆధారంగా ప్రిస్క్రిప్షన్ అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని, సదరు లబ్ధిదారులకు అద్దాలను అందించిన తర్వాత వారికి ఫోటో వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదవారికి గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్రంలో జి5.హెచ్.ఎం.సి. మినహాయించి పట్టణ ప్రాంతాలలో నిర్మించిన 42 వేలకు పైగా రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులను కేటాయింపు చేయవలసి ఉండగా, ఇప్పటి వరకు 6 వేల 620 మాత్రమే జరిగిందని, ఫిబ్రవరి 26 నాటికి పెండింగ్ లో ఉన్న ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడంతో పాటు నిర్ణీత ప్రోఫార్మా 1 ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమాచారం త్వరితగతిన అందించాలని, అధికారులు వారి వద్ద ఉన్న సమాచారం మేరకు నివేదిక తయారు చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్. ఓ. ఎఫ్. ఆర్. చట్టం -2005 ప్రకారం ఏండ్లుగా పోడు వ్యవసాయం సాగు చేసుకుంటున్న గిరిజనుల కోసం ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం కొరకు జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిశీలించి త్వరగా ఆమోదించాలని, జిల్లాలో ఆమోదించిన దరఖాస్తులో పట్టాదారు ఫోటో, ఇతర వివరాలు పాలిగాన్ చెక్ చేసి, సరిగ్గా ఉన్న దరఖాస్తులను వెంటనే పట్టా పాస్ పుస్తకాల ముద్రణకు పంపాలని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా వచ్చే సంవత్సరంలో అవసరమైన మొక్కల పెంపకం నర్సరీలో పూర్తి చేయాలని, జిల్లాలో మొక్కలు నాటే స్థలాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ వంటి అంశాలు పక్కాగా జరిగేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, వేసవిని దృష్టిలో పెట్టుకొని మొక్కల సంరక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా జి.ఓ. నం. 58 ప్రకారం ఆమోదించిన దరఖాస్తుదారుల పట్టాలను స్థానిక మంత్రి, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో పంపిణీ పూర్తి చేయాలని, పెండింగ్ దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని, ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలన 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ కంటి వెలుగు 2వ విడత కార్యక్రమం నిర్వహణ కోసం 40 బృందాలను నియమించి జిల్లా వ్యాప్తంగా 40 కంటి వెలుగు శిబిరాల ద్వారా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరాలలో పరీక్షలు నిర్వహించిన అనంతరం ప్రిస్క్రిప్షన్ అద్దాలు అవసరం ఉన్న వారి కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, నిర్మాణాలు పూర్తయిన ఇండ్ల పంపిణీ కొరకు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయి పరిశీలన కొరకు ఎఫ్. ఆర్. సి. కమిటీ సమన్వయంతో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు మొక్కలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి.సి. సుబ్బారాయుడు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. శేషాద్రి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జై శ్రీరామ్ నినాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 16,ప్రజాపాలన ప్రతినిధి: :తెలంగాణ రాజకీయం హిందుత్వం చుట్టూ తిరుగుతోందా? ఉన్నట్టుండి అన్ని పార్టీలు జై శ్రీరామ్ నినాదం ఎందుకు ఎత్తుకుంటున్నాయి.? ఈ విషయంలో ఎవరి వ్యూహం ఏంటి..? ఆసక్తికర వివరాలు మీకోసం.. తెలంగాణలో ఎన్నికల మూడ్ వచ్చేసినట్లే కనిపిస్తోంది. టైమ్ దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.! హిందుత్వ ఎజెండాను వేగంగా ట్రాక్‌పైకి ఎక్కిస్తున్నాయి. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఉన్న రేవంత్ రెడ్డి భద్రాచలం శ్రీరాముడి ఆలయం సాక్షిగా కీలక కామెంట్స్ చేశారు. అధికారంలోకి వస్తే వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో వెయ్యి కోట్లతో రాముడి ఆలయాలు కట్టిస్తామన్నారు. బీజేపీని ఎదుర్కొనేందుకే కాంగ్రెస్ హిందూత్వ అజెండాను తెరపైకి తెస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ ఇష్యూలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య వార్ జరుగుతోంది. హిందుత్వం పేటెంట్‌గా దూసుకెళ్తున్నారు కమలనాథులు.. అటు సీఎం కేసీఆర్ కూడా ఆలయాల అభివృద్ధిపై ఫోకస్ చేస్తున్నారు. ఇప్పటికే యాదాద్రిని పూర్తిచేశారు. ఇప్పుడు కొండగట్టుపై దృష్టిపెడుతున్నారు. 600 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హనుమాన్ క్షేత్రాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. బీజేపీ, బీఆర్ఎస్ కి పోటీగా ఇప్పుడు కాంగ్రెస్ కూడా హిందుత్వ నినాదం ఎత్తుకుంటోంది. నియోజకవర్గానికి ఓ రాముడి గుడి అనే కాన్సెప్ట్ అందులో భాగమే అంటున్నారు..హిందుత్వ విషయంలో బీజేపీ వ్యూహం వెరీ క్లియర్. జైశ్రీరామ్ నినాదం విషయంలో వెనక్కితగ్గేది లేదని ఇప్పటికే స్పష్టం చేసింది.. మెజార్టీనే తమ ఓటు బ్యాంకుగా మల్చుకొని ఆధిపత్యం చేలాయించాలని చూస్తోంది! అందుకే ఆలయాల అభివృద్ధితో గట్టిగా కౌంటర్ ఇస్తోంది బీఆర్ఎస్. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఇదే బాటలోకి వస్తోంది.

## ఉపాధి హామీ కూలీలకు 600 రూ, వేతనం చెల్లించాలి



జన్నారం, ఫిబ్రవరి 16, ప్రజాపాలన: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రూ, 600 రోజువారి కనీస వేతనంగా చెల్లించాలని మహిళా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్( సిపిఎం) కోరారు. గురువారం మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు వలస పోకుండా ఉపాధి హామీ పనులను ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 34 గ్రామాలలో గ్రామపంచాయతీ సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు నిరుపేదలకు ఉపాధి హామీ పని కల్పించి వారిని ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలలోని ప్రతి మండలాలలో ఉపాధి హామీ పథకం కూలి పని కల్పించి వారికి 600 రూ, వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు

## నూతన దుకాణాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకులు



ఎర్రుపాలెం ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి గురువారం నాడు స్థానికఎర్రుపాలెం హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా మోర్ల ఆంజనేయులు నూతన దుకాణాన్ని గన్నే వ్యాపారం మిర్చి సంచులు మరియు అన్ని రకాల సంచుల దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు ఎర్రుపాలెం స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి కత్తులు మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాల శెట్టి తిరుపతిరావు యువజన అధ్యక్షులు కొండపాటి సాంబశివరావు పెద్ద ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనపనూరి భాస్కర్ టౌన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ దేవరకొండ చిరంజీవి పంపులు శ్రీనివాసరావు జయంతి గ్రామ మాజీ సర్పంచ్ గువ్వల సత్యనారాయణ బుడిగిల్లి ప్రకాష్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు పాల్గొన్నారు.

## తాడికల్ లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



శంకరపట్నం ఫిబ్రవరి 16 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం గ్రామ సర్పంచ్ కీసర సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బసిరుద్దీన్, ఎంపీటీసీ బుద్ధార్తి వరలక్ష్మి, క్యాంపు వైద్యాధికారి డాక్టర్ సుమన్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 17, ఫిబ్రవరి 2023

# పథకం ప్రకారమే ఛత్తీస్‌గఢ్‌లో క్రైస్తవులపై దాడి

నవంబర్ మొదటి వారంలో, జెఎస్‌ఎం చేసిన నిరసన ప్రదర్శనకు ఆ ప్రాంతానికి చెందిన మాజీ బిజెపి ఎమ్మెల్యే, గిరిజన నేత నాయకత్వం వహించారు. కామెర్ల వ్యాధితో మరణించిన 55 ఏళ్ల ఆదివాసీ క్రైస్తవ మహిళ చైతీ బాయి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తమ సొంత భూమిలో పూడ్చిపెట్టాలని డిమాండ్ చేస్తూ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. గ్రామంలో ఒక క్రైస్తవుని ఖననం చేయడం 'గ్రామ దేవతకు కోపం తెప్పిస్తుంది. గ్రామాన్ని నాశనం చేస్తుంది' అని చెప్పుకొచ్చాడు. చైతీ బాయి కుటుంబానికి ఎంతగా బెదిరింపులు వచ్చాయంటే...వారు గ్రామం విడిచి వెళ్లిపోయేంతగా. మరుసటి రోజు రాత్రి అతని అనుచరులు సమాధిని తవ్వి ఆమె మృతదేహాన్ని బయటకు లాగారు. ఇలాంటి చట్టవిరుద్ధమైన, అనాగరికమైన చర్యపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బక్కపల్చటి శరీరం, చారెడంత గోధుమ రంగు కళ్లు వున్న ఆమె...చేతుల మీది గాయాలు కనిపించకుండా శాలువా చుట్టుకుంది. గొంతు మృదువుగా ఉన్నప్పటికీ మనుగడ కోసం చేసిన పోరాటాల లోంచి వచ్చిన గంభీరత ఆమె స్వరంలో ధ్వనించింది. ఆమె ఇలా చెప్పింది. "మా గ్రామం (రామావంద్) లోని సంస్కృత భవన్‌లో సమావేశాలు జరిగేవి. ఆదివారం ప్రార్థనలకు వెళ్లవద్దని అక్కడ హెచ్చరించారు. డిసెంబర్ 27న నా భర్తను బైటకు లాగి కొట్టడం మొదలుపెట్టారు. తనను ఫుట్‌బాల్ మాదిరిగా అందరూ వంతులవారీగా తన్నారు. గ్రామ పెద్దలకు బంధువులైన ఆరుగురు మహిళలు నన్ను ఒడిసి పట్టుకున్నారు. మగవాళ్ళు నన్ను నోటికొచ్చినట్లు తిడుతూ, నాకు గుణపాఠం నేర్పమని వారికి చెప్పారు. నా జుట్టు పట్టుకుని పీకారు. నా తల మీద పదే పదే కొట్టారు. అంటితో ఆగక తలను నేలకేసి కొట్టారు. ఈ ఘర్షణలో నా జాకెట్ చిరిగిపోయింది. మా గ్రామంలో క్రీస్తును నమ్మిన పదకొండు మంది మహిళలు, ఒక యువకుడితో సహా అందరూ ఇలాంటి హింసను ఎదుర్కొన్నారు. మీరు ప్రశాంతంగా బతకాలనుకుంటే మా సమాజానికి తిరిగి రండి ('ఘర్ వాపస్') అన్నారు. నేను ఎలాంటి తప్పు చేయలేదు. ప్రార్థనలు మాత్రమే చేశానన్నాను".ఆమెకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైంది. కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు.ఉత్తర బస్తర్ లోని కంకేర్, కొండగావ్, నారాయణపూర్ జిల్లాల్లోని క్రైస్తవ సమాజానికి చెందిన 500 ఆదివాసీ కుటుంబాలలో ఆమె కుటుంబం కూడా వుంది. ఛత్తీస్‌గఢ్‌లో, గత ఏడాది అక్టోబర్ నుంచి తమపై జరిగిన మూకుమ్మడి దాడుల కారణంగా వారు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ప్రతినిధి బృందంతో కలిసి ఇటీవల బాధిత ప్రాంతాలకు వెళ్లినప్పుడు మహిళల మీద జరిగిన అత్యంత క్రూరమైన దాడుల గురించి చాలా తక్కువగా పేర్కొన్నారు. డిసెంబరులో 1,500 మంది ప్రజలు తమ ఇళ్లను విడిచిపెట్టి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాలు, చర్చిలు, బంధువులు-స్నేహితుల ఇళ్లలో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. 200 మందికి పైగా ఇప్పటికీ తిరిగి స్వగ్రామాలకు రాలేకపోయారు. నారాయణపూర్ లోని ప్రధాన చర్చి, "ప్రార్థన గదులు"తో సహా ఇతర జిల్లాల్లోని చర్చిలను ధ్వంసం చేశారు. కొన్ని చోట్ల దగ్ధం చేశారు. ఇళ్లను పగలగొట్టి దోచుకున్నారు. నారాయణపూర్ చర్చిపై దాడి కేసుకు సంబంధించి అరెస్టయిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు, ఇతర స్థానిక నాయకులు ఉన్నారు.మత మార్పిళ్లకు వ్యతిరేకంగా బజరంగ్‌దళ్, విహెచ్‌పి వంటి ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థల నేతృత్వంలోని "ఘర్ వాపసీ" ప్రచారం కొత్తదేమీ కాదు. తేడా ఏమిటంటే ఈసారి 'జన్ జాతి సురక్షా మంచ్' (జెఎస్‌ఎం) వంటి వేదికలను సృష్టించడం ద్వారా, మత మార్పిళ్ల నుంచి తమ సంప్రదాయాలను రక్షించుకోడానికి ఆదివాసీలు స్వయంగా లేవనెత్తిన ఒక ఆకస్మిక ఉద్యమంగా దీనిని చూపించారు. అయితే ఇది అలాంటిది కాదు. నవంబర్ మొదటి వారంలో, జెఎస్‌ఎం చేసిన నిరసన ప్రదర్శనకు ఆ ప్రాంతానికి చెందిన మాజీ బిజెపి ఎమ్మెల్యే, గిరిజన నేత నాయకత్వం వహించారు. కామెర్ల వ్యాధితో మరణించిన 55 ఏళ్ల ఆదివాసీ క్రైస్తవ మహిళ చైతీ బాయి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తమ సొంత భూమిలో పూడ్చిపెట్టాలని డిమాండ్ చేస్తూ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. గ్రామంలో ఒక క్రైస్తవుని ఖననం చేయడం 'గ్రామ దేవతకు కోపం తెప్పిస్తుంది. గ్రామాన్ని నాశనం చేస్తుంది' అని చెప్పుకొచ్చాడు. చైతీ బాయి కుటుంబానికి ఎంతగా బెదిరింపులు వచ్చాయంటే...వారు గ్రామం విడిచి వెళ్లిపోయేంతగా. మరుసటి రోజు రాత్రి అతని అనుచరులు సమాధిని తవ్వి ఆమె మృతదేహాన్ని బయటకు లాగారు. ఇలాంటి చట్టవిరుద్ధమైన, అనాగరికమైన చర్యపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా మృతదేహాన్ని తీసుకెళ్లి 100 కిలోమీటర్ల దూరంలోని క్రైస్తవ శ్మశానవాటికలో పాతిపెట్టింది. దీంతో జెఎస్‌ఎం ఇటువంటి మరిన్ని చర్యలకు పాల్పడేందుకు ఊతమిచ్చినట్లయింది. దాంతో క్రైస్తవుల మీద హింసాత్మక దాడులు మరింత పెరిగాయి. ఇలాంటి చర్యలకు ఆదివాసీ సంస్కృతుల రక్షణకు ఎటువంటి సంబంధం లేదు. చనిపోయినవారిని ఆదివాసీలు పాతిపెడతారు. చనిపోయినవారిని క్రైస్తవులు తమ స్వంత భూమిలో పాతిపెట్టినప్పుడు...భారతదేశంలో ఆదివాసీలు నివసించే ఏ ప్రాంతంలోనూ సమస్య కాలేదు. ఇది ఆదివాసీ సంస్కృతులను హిందుత్వీకరించేందుకు తయారు చేసిన ఎజెండా మాదిరిగా కనిపిస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లో 2006లో అప్పటి బిజెపి ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిళ్లకు వ్యతిరేకంగా ఒక చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే ప్రస్తుతం మత మార్పిళ్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారానికి భిన్నంగా... బలవంతంగా మత మార్పిడి చేసినట్లుగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. మనస్సాక్షి స్వేచ్ఛకు రాజ్యాంగం కల్పించిన హక్కుపై దాడి జరుగుతోంది. ఆదివాసీ ప్రాంతాలలో దేవాలయాలు నిర్మించ బడుతున్నాయి. కీర్తనలు, భజన మండళ్లు నిర్వహించ బడుతున్నాయి. ఆదివాసీ విశ్వాసాలు, సంస్కృతులకు దూరంగా విగ్రహారాధనకు అనుసంధానించబడిన ఆచారాలు బహిరంగంగా ప్రచారం చేయబడుతున్నాయి. ఆదివాసీ సంప్రదాయాల దృష్టి కోణం నుండి చూసినట్లయితే వాటిని వారి మీద రుద్దినట్టుగా పరిగణించవచ్చు. మత మార్పిడికి ఏర్పాటు చేసినట్టు భావించవచ్చు. ఆదివాసీల లోని క్రైస్తవ విశ్వాసులను "ఇంటికి తిరిగి" రమ్మని బెదిరించినప్పుడు, ఏ ఇంటిని సూచిస్తారు? ఇతర మతాల నుండి వేరుగా ఉన్న ఆదివాసీల నమ్మకాలు, విశ్వాసాలను సూచించడానికి వీలుగా జనగణన పత్రంలో "సర్నా/ఆదివాసి" కాలమ్‌ను జోడించాలన్న తీర్మానాన్ని జార?ండ్ లోని జెఎంఎం ప్రభుత్వం నేతృత్వంలోని అసెంబ్లీ ఆమోదించింది. రెండు ఇనుప ఖనిజం ప్రాజెక్టులకు వ్యతిరేకంగా నారాయణపూర్ లోని ఆదివాసీలు పోరాడుతున్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా గ్రామసభల అనుమతి లేకుండానే ఈ ప్రాజెక్టులను తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు నిలిపివేసిన ఒడిశా నియమ్‌గిరి ప్రాజెక్టు మాదిరిగానే...ఈ ప్రాజెక్టులు ఆదివాసీలు పవిత్రమైనవిగా భావించే ప్రాంతాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి.

# సత్యంతోనే సమాజ పురోగమనం

## నేడు సత్యాన్వేషణా దినోత్సవం సందర్భంగా..



తమకు తెలియని కాలంలో మానవ సమాజం కొన్ని నమ్మకాలను, విశ్వాసాలను తయారు చేసుకుని ఉండవచ్చు. కాలక్రమంలో పరిశీలన వల్ల, ప్రయోగాల వల్ల ఆ నమ్మకాలు, విశ్వాసాలు తప్పని నిరూపించారు. రుజువైన సత్యాన్ని... విశ్వాసాలు, నమ్మకాల పేరుతో తిరస్కరించే శక్తులు అప్పుడు, ఇప్పుడు, భవిష్యత్తులోనూ ఉంటాయి. వాటిని ఎదుర్కొని సత్యాన్ని ముందుకు తీసుకుపోవాలి. 1600లో బ్రూనోని సజీవ దహనం చేసినఇటలీ పాలకులు 1889లో తమ తప్పు తెలుసుకుని సత్యమే గెలుస్తుంది అని బ్రూనో స్థూపాన్ని నిర్మించారు. సత్యం చెప్పడం అంత సులభం కాదు. ఉన్న విషయాన్నే చెబుతున్నాం కదా అనుకుంటాం. కానీ, ఆ సత్యం పాలకులకు నచ్చకపోతే, సత్యం పలికిన వారికి, సత్యం కోసం నిలబడిన వారికి కష్టాలు తప్పవు. అటువంటి ఉదంతాలు చరిత్రలో ఎన్నో నమోదయ్యాయి. ప్రాణం పోతున్నా సత్యం కోసం నిలబడి మృత్యువు ముఖంపై చిరునవ్వుతో సంతకం చేసిన వారెందరో ఉన్నారు. అటువంటి వారు చరిత్రలో చిరస్థాయిగా నిలబడ్డారు.

నిజం కోసం నిలబడ్డవారు...

నమ్మకాలు కాదు నిరూపణలు కావాలని, వాస్తవ విషయాలు ప్రచారం చేసి, నమ్మకాలను ప్రశ్నించినందుకు చార్వాకులను భౌతికంగా తుదముట్టించారు. ప్రాణాలు తీస్తున్నా...వారు సత్యం కోసం ప్రచారం చేయడం ఆపలేదు. ఈ సమస్త విశ్వం ప్రకృతి సూత్రాల మీదే ఆధారపడుతుందని వారు నిరూపించారు. రాక్షసులని ప్రచారం చేసినా ఎక్కడా రాజీ పడలేదు, భయపడలేదు. అందుకే చార్వాకులు భారతదేశ మొదటి భౌతికవాదులుగా చిరస్థాయిగా నిలిచిపోయారు. వారు చెప్పిన సత్యం నేటికీ వాస్తవంగానే ఉంది. ఎవరికో ఇచ్ఛ కలగటం...మానవుడు, భూమి, సమస్త ప్రపంచం ఏర్పడిందని, ఇప్పుడున్న ఈ రూపం లోనే మనిషి ఉద్భవించాడని, తన కష్టాలకు, సుఖాలకు, జ్ఞానం, చైతన్యం అంతా తన చేతుల్లో ఏమీ లేదని చెప్పే నమ్మకాలకు భిన్నంగా పరిసరానుగుణ్యతను, పరిణామవాదాన్ని డార్విన్ నిరూపణలతో సహా నిరూపించారు. పరిసరాలకు అనుగుణంగా తన శరీర నిర్మాణాన్ని, ఆహారపు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చుకోగలిగిన జీవులు అభివృద్ధి చెందుతూ వస్తాయని, నిటారుగా నిలబడటానికి మనిషి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడని శాస్త్రీయంగా నిరూపించినా ఆ రోజు నమ్మకాల పేరుతో అంగీకరించలేదు. కానీ ఇదే సత్యమని నిరూపితమైంది. ఈ మాట చెప్పినందుకు డార్విన్‌ని హింసించారు. జైలు పాలు చేశారు. కోర్టుల చుట్టూ తిప్పారు. అవహేళనకు గురిచేశారు. అయినా డార్విన్ సత్యం కోసం నిలబడ్డాడు.

సత్యాన్వేషణ కోసం ఎన్ని కష్టాలో..!

సత్యాన్వేషణకు హేతువు, తర్కం ప్రధాన సూత్రాలని-నమ్మకం కాదని కోపర్నికస్, బ్రూనేలు ఎలుగెత్తి చాటారు. భూమి కేంద్రంగా సమస్త విశ్వం తిరుగుతుందని చెప్పే నమ్మకం తప్పని, సూర్యకేంద్ర సిద్ధాంతం వాస్తవమని, సూర్యుడు నక్షత్రం మాత్రమేనని, దీని చుట్టూ విశ్వం తిరుగుతుందని చెప్పినందుకు కోపర్నికస్ మత పెద్దల నుండి అనేక ఆంక్షలు ఎదుర్కొన్నాడు. సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నందుకు బ్రూనే కు మతపెద్దలే 8 సంవత్సరాలపాటు అత్యంత దారుణ పద్ధతిలో కఠిన కారాగార శిక్ష విధించారు. అప్పటికీ ఆయనలో మార్పు రాకపోవడంతో ఇటలీ వీధుల్లో సజీవ దహనం చేశారు. 1600 సంవత్సరం ఫిబ్రవరి 17 ఇటలీ వీధుల్లో ప్రజలందరి సమక్షంలో అత్యంత కిరాతకంగా బ్రూనేని సజీవ దహనం చేయటానికి ఒక క్షణం ముందు... ఇప్పటికైనా భూకేంద్ర సిద్ధాంతమే వాస్తవం అని చెప్పి నీ ప్రాణాల్ని దక్కించుకోమని చెప్పిన పాలకులకు... "నన్ను భౌతికంగా దహనం చేసినా నిజం ఎప్పటికైనా నిజంగానే నిరూపితం అవుతుంది" అని బదులిచ్చాడు. బ్రూనో మరణం జ్ఞాన సముపార్జనకు, సత్యాన్వేషణకు, హేతుబద్ధ ఆలోచనలకు గొప్ప పునాదిని వేసింది. ఆధునిక భౌతిక శాస్త్రం, సమాజం వేగంగా అభివృద్ధి చెందటానికి బాటలు వేసింది. ప్రపంచ ఖగోళ వింతల్ని చూడటం కోసం తన జీవితాంతం కృషి చేసి, గెలీలియో టెలిస్కోప్‌ని కనుగొన్నాడు. సూర్యుడు చుట్టూ గ్రహాలన్నీ తిరుగుతాయని చెప్పినందుకు పాలకవర్గం ఆయనకు యావజ్జీవ శిక్ష వేసింది. యావజ్జీవ శిక్ష కాలంలోనే గుడ్డివాడయ్యాడు. కారాగారంలోనే చనిపోయాడు. శాస్త్రీయ వాస్తవాలను తెలియజేసి, ఈ ప్రపంచమంతా వెలుగులు నింపాలని ప్రయత్నించిన ఒక మహా మనిషిని మూర?త్వం బలిగొన్నది. మనిషి ఈ రూపంలో రావటానికి, నిటారుగా నిలబడడం కోసం శ్రమ కీలమని చెప్పిన సామాజిక తత్వవేత్తలు కారల్ మార్క్స్, ఏంగెల్స్. వీరిని నాటి నుండి నేటి వరకు కొందరు తూలనాడుతూనే ఉన్నారు. వ్యంగ్య విమర్శలు చేస్తూనే ఉన్నారు. వారు చెప్పింది నిజమని నిరూపితమైన తర్వాత కూడా అంగీకరించడానికి నిరాకరించేవారు ఉన్నారు.

విప్లవ వీరులది సత్యం బాటే...

చేగువేరా, ఫైడల్ కాస్ట్రో, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో తాము నమ్మిన సిద్ధాంతం కోసం, సత్యాన్ని ప్రచారం చేయటం కోసం తమ ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించారు. "ఏ క్షణాన మరణం సంభవించినా, నేను దాన్ని ఆహ్వానిస్తాను. కానీ ఒక్క మాట. ఈ యుద్ధభేరి మరో చెవికి వినిపించాలి. నా చేతి లోని ఆయుధం మరో చేతిని అందుకోవాలి. సామాజిక బాధ్యత బరువు అనుకుంటే, ఉద్యమాలు మనకెందుకులే అనుకుంటే బానిసగా బతికేందుకు సిద్ధపడాలి. నా ఒక్కడి వల్లే దేశం మారిపోతుందా... అనుకునే ఏ ఒక్కడి వల్లా ఈ దేశానికి ఉపయోగం లేదు" అంటాడు చేగువేరా. "మనుషులను చంపగలరేమోగానీ, వారి ఆశయాలను మాత్రం చంపలేరు. సత్యం కోసం చనిపోయిన వారు ఎల్లకాలం బతికే ఉంటారు" అని భగత్ సింగ్ చెప్పాడు.

నాడే కాదు... నేడు కూడా..

నాడే కాదు నేడు కూడా నిజాలు చెప్పిన వారిని, సత్యం కోసం నిలబడిన వారిని భౌతికంగా హతమార్చిన లేదా మానసికంగా హింసిస్తున్న సందర్భాలు ఉన్నాయి. నిజ జీవితానికి అత్యంత దగ్గరగా పాలకవర్గాల నిజస్వరూపాన్ని కళ్లకు కట్టినట్లు పాటల ద్వారా, చిన్న చిన్న వీధి నాటకాల ద్వారా ప్రజా కళ కోసం జీవితాన్ని అంకితం చేసిన హష్మీని ఢిల్లీ నడివీధిలో అత్యంత కిరాతకంగా హత్య చేశారు. సమాజాభివృద్ధికి శాస్త్రీయ విజ్ఞానం అవసరమని, మూఢ నమ్మకాలు లేని సమాజాన్ని ఆవిష్కరించటానికి రాష్ట్రమంతా తిరిగి మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్ విషయాలను, శాస్త్రీయ అంశాలను సమాజానికి అర్థమయ్యేటట్లు ధబోల్కర్ బోధించారు. మూఢ నమ్మకాల వ్యతిరేక చట్టాన్ని తీసుకురావాలని ప్రజలను చైతన్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో ఆయన్ను మతోన్మాదులు అత్యంత కిరాతకంగా చంపేశారు. చరిత్ర అంటే ఊహగానాలు కాదని, పరిశోధనల ద్వారా నిరూపితమైన వాస్తవమైన చరిత్రేనని, వక్రీకరించిన చరిత్రలను కాదని వాస్తవ చరిత్రను చెప్పటానికి ప్రయత్నం చేసిన కల్బుర్గిని ఇంట్లోనే తుపాకి గుళ్లకు బలిచేశారు. దేశంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల వల్ల సమాజం అభివృద్ధి చెందడం లేదని, ఈ అసమానతలను రూపుమాపటానికి నిరంతరం గోవింద్ పన్సారే కృషి చేశారు. అసమానతలను రూపుమాపటానికి చేసిన కృషిని జీర్ణించుకోలేని వారు అత్యంత కిరాతకంగా గోవింద్ పన్సారేని చంపేసారు. ఈ దేశం అందరిది అని, సమాజంలోని సంపద అందరి సమిష్టి కృషి వల్ల ఉత్పత్తి అవుతుందని, భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశమని గౌరీ లంకేష్ ప్రచారం చేశారు. వివిధ రకాల మతాలు, కులాలు, సంస్కృతులు ఉన్న భారత దేశంలో మతతత్వ ఆలోచనలను ప్రచారం చేయటాన్ని వ్యతిరేకించారు. ఇలా మతతత్వాన్ని వ్యతిరేకించడంతో గౌరీ లంకేష్‌ని చంపేశారు.

సత్యమే గెలుస్తుంది

తమకు తెలియని కాలంలో మానవ సమాజం కొన్ని నమ్మకాలను విశ్వాసాలను తయారు చేసుకుని ఉండవచ్చు. కాలక్రమంలో పరిశీలన వల్ల, ప్రయోగాల వల్ల ఆ నమ్మకాలు, విశ్వాసాలు తప్పని నిరూపించారు. రుజువైన సత్యాన్ని... విశ్వాసాలు, నమ్మకాల పేరుతో తిరస్కరించే శక్తులు అప్పుడు, ఇప్పుడు, భవిష్యత్తులోనూ ఉంటాయి. వాటిని ఎదుర్కొని సత్యాన్ని ముందుకు తీసుకుపోవాలి. 1600లో బ్రూనోని సజీవ దహనం చేసిన ఇటలీ పాలకులు 1889లో తమ తప్పు తెలుసుకుని సత్యమే గెలుస్తుంది అని బ్రూనో స్థూపాన్ని నిర్మించారు. డార్విన్ పరిణామవాదం వాస్తవమని కరోనా సందర్భంలో కూడా నిరూపితమైంది. ఇమ్యూనిటీని పెంచుకోగలిగిన జీవులే బతికాయి. సైన్స్ ద్వారా తయారైన వ్యాక్సినే మానవ సమాజాన్ని రక్షించింది. అందుకే పాలకులు వారి పరిపాలన ఆధిక్యత కోసం సత్యం మాట్లాడిన వారిని, వాస్తవాలు చెప్పేవారిని ఇబ్బంది పెట్టినా అంతిమ విజయం సత్యందే. సైన్స్ ఫలాలను అనుభవిస్తూ సైన్స్‌ను కాకుండా మూఢ నమ్మకాలకు విలువ ఇచ్చేవారిని ఎలా అర్థం చేసుకోవాలి? సత్యం కోసం ఏ కాలంలోనైనా కొద్దిమంది మాత్రమే నిలబడతారు. కాని అలా నిలబడ్డవారు తమ ఆచరణ ద్వారా మరికొద్దిమందిని నిలబడేటట్లు ప్రభావితం చేస్తారు. సత్యం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటారు. సత్యం నమ్మడం, నమ్మకపోవడంపై ఆధారపడి ఉండదు. ఏ కాలంలోనైనా పరిశోధనల ద్వారా నిరూపణకు నిలబడడం మీద ఆధారపడి ఉంటుంది. సత్యం ప్రశ్నించడాన్ని నేర్పుతుంది. చైతన్యపరుస్తుంది. చావో రేవో తేల్చుకునైనా సత్యం వైపే నిలబడమంటుంది.

అందుకే పాలక వర్గాలకు సత్యం సరిపడదు. సత్యం గొంతుక నొక్కాలని చూస్తారు. సత్యాన్ని లోతుల్లోకి పూడ్చేశామని ఆనందపడతారు. కాని సత్యం లోతులను సైతం పెకలించుకుని మొలకెత్తుతూనే వుంటుంది. సత్యం ఎప్పుడూ సత్యమే. సత్యమే జయిస్తుంది. సత్యం కోసం నిలబడితే, ఇంత చైతన్యం వస్తే, నిటారుగా నిలబడ్డ వారందరూ సత్యం కోసం నిలబడితే, సమాజ గమనం సమానత్వం వైపు దూసుకుపోతుంది.

# నమ్మకమైన గురి

దీపం కత్తి పట్టుకుని
చీకటిపై యుద్ధం ప్రకటిస్తుంది 'వొత్తి'
తనువు చాలిస్తున్న
చలించని కాంతి నిబ్బరం వొత్తిది

అదృశ్య దారుల్లో వాయు వాగుపై
పరిమళాల్ని చిందేది 'పూలు'
నలిగిపోతున్న కొసల్లోనూ
రెప్పవాల్చని మెలుకువ స్వప్నం పూలది

పచ్చని పొద్దుల తాండవంతో
శూన్యం అందలంపై
శ్వాస దీపాల్ని మలిగిస్తుంది 'చెట్టు'
ఒట్టి బక్కచిక్కిన బర్రల వీపుమీదైనా
ఊపిరి పోసుకునే కలల వసంతం చెట్టుది
పిడచకట్టిన మట్టి పెదవుల
సాలు దండెంపై వాలిన పచ్చల పిట్ట
'కవిత్వం'

వడిలిపోతున్న క్షణాల్ని వెంటేసుకొని
ఒక రెక్కతో నైనా శ్వాసించి వెలుగు వానై
కురిసే
నమ్మకమైన గురి 'కవిది'!

- ఈ.రాఘవేంద్ర



## పెళ్లికానుకతో ఆడబిడ్డలకు అండగా నిలుస్తాం...

### చింతలపూడి విజయ్ కుమార్ దంపతులు



పిడుగురాళ్ల...ఫిబ్రవరి16...ప్రజాపాలన... ప్రతినిధి... నియోజకవర్గంలో కొత్తగా పెళ్లి చేసుకుంటున్న ఆడబిడ్డలకు చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ అండగా వుండి వధువుకు కల్యాణ కానుకని అందించి అండగా నిలుస్తామని చింతలపూడి విజయ్ కుమార్ యమున దంపతులు తెలిపారు. పిడుగురాళ్ల లోని ఇందిరమ్మ కాలనీలో గురువారం పేరుపోగు రాజారావుఎమెలమ్మ దంపతుల కుమార్తె స్వాతి కి చింతలపూడి బ్రదర్స్ లో ఒకరైన విజయ్ కుమార్ యమున దంపతులు కల్యాణ కానుక కిట్ ని అందించారు. ఈ సందర్భంగా బంగారపు ఉంగరం, చీర, తదితర వాటిని స్వాతికి ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం పెళ్లికూతురు స్వాతి మాట్లాడుతూ తన వివాహం సందర్బంగా పెళ్లికానుకని ఒక అన్నయ్య ల ఇవ్వడం ఆనందంగా వుందని అన్నారు అనంతరం చింతలపూడి బ్రదర్స్ కు ధన్యవాదాలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి భయపడుతున్న అధికార వైసిపి ప్రభుత్వం

### ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మేళం మధుబాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి): బీజేపీ తోనే రాజధాని అమరావతి సాధ్యంలి: లినరసరావుపేట రూరల్ మండల అధ్యక్షుడు సిహెచ్ సిహెచ్ సత్యనారాయణ పల్నాడు జిల్లా నరసరావుపేట రూరల్ మండలంలోని ఇస్సపాలెం గ్రామంలోని మండల అధ్యక్షుని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మేళం మధుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు సారధ్యంలో భారతీయ జనతా పార్టీ పుంజుకోవడాన్ని, ప్రజా సమస్యలపై గళమెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించడాన్ని జీర్ణించుకోలేక, నిన్న అమరావతిలో భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడాన్ని వైసిపి ప్రభుత్వం, పెదకూరపాడు వైసిపి నాయకులు ఓర్వలేక భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవాలని, ఆటంకం కలిగించాలని చూడటం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. తేదీ 14-02-2023 మంగళవారం కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి అధికారిక పర్యటన నిమిత్తం భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు అమరావతిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్ లను మాత్రమే పక్షపాత వైఖరితో స్థానిక ఎమ్మెల్యే నంబూరి శంకర రావు పంచాయితీ, ఎండోమెంట్ అధికారుల అండతో అక్రమంగా తొలగింప చేయడాన్ని పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇటువంటి నీచ రాజకీయాలు మానుకోవాలని తీవ్రంగా హెచ్చరిస్తున్నాము. రాష్ట్రం లో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో వైసిపి ని చిత్తు చిత్తుగా ఓడించి భారతీయ జనతా పార్టీ విజయ బావుటా ఎగుర వేస్తుంది అని పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా ఉపాధ్యక్షుడు(%జుఇ%: నరసరావుపేట అసెంబ్లీ ప్రోగ్రాం కన్వీనర్) మేడికొండ సత్యానంద బాబు, రొంపిచర్ల మండల అధ్యక్షులు అంజనా రెడ్డి, నరసరావుపేట రూరల్ మండల అధ్యక్షుడు సిహెచ్ సిహెచ్ సత్యనారాయణ, బిజెపి నాయకుడు శివ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ ఆర్మీల పని చేయాలి



శ్రీకాళహస్తి ప్రజా పాలన ప్రతినిధి : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జై ఆర్మీ విద్యార్థులందరూ ఆర్మీల పని చేయాలని "జై భీమ్ ఆర్మీ "వ్యవస్థాపకులు 'పులి శ్రీకాంత్' పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాళహస్తీశ్వర బ్రహ్మోత్సవాలకు జై ఆర్మీ విద్యార్థులందరూ శివుని సన్నిధిలో, భక్తులందరికీ సేవ చేయాలనే దృక్పథంతో, సేవా భావంతో, క్రమశిక్షణగా మెలిగి బ్రహ్మోత్సవాలను ఘనవిజయం గా ఇప్పించుటలో నడిపించుటలో మీ ప్రాధాన్య ఎక్కువ ఉండాలని, మరియుపోలీస్ శాఖ వారికి అండగా పనిచేయాలని తెలియ చేస్తూ ఆ శివుని అనుగ్రహం మీకు ఎల్లవేళలాఉంటుందని తెలిపారు.

# విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారు కావాలి: కలెక్టర్ హిమాన్షు శుక్లా



అంబాజీపేట ఫిబ్రవరి16 ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న బాల శాస్త్రవేత్తలు వివిధ సైన్సు అంశాలపై రూపొం దించిన సైన్స్ ప్రాజెక్టుల జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లలో సైన్స్ పై అవగాహన పెంపొం దించడం తోపాటు భావి శాస్త్రవేత్త లుగా ఎదిగేందుకు రెండు రోజుల పాటు జిల్లా స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిం చడం జరుగుతోందన్నారు. విద్యార్థినీ విద్యార్థుల ఆలోచనకు రూపం ఇచ్చి సృజనకు అవకాశం కల్పించాలన్నా రు. అందులో భాగంగా వైజ్ఞానిక ప్రదర్శనలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నారు. పర్యావరణ అనుకూల పదార్థాలు, ఆరోగ్యం- పరిశుభ్రత, సాఫ్ట్వేర్ యాప్స్, పర్యావరణం వాతావరణంలో మార్పులు, గణిత నమూనాలు అనే అంశాలపై పోటీలు ప్రదర్శన నిర్వ హించారు. జిల్లాలోని అన్ని పాఠ శాలల వేదికగా స్థానిక%శీ%గా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతోంద న్నారు. ప్రతి అంశం నుంచి ఒక్కొక్క అత్యుత్తమ ప్రాజెక్టును ఎంపిక చేశారన్నారు వివిధ అంశాల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ప్రాజెక్టులను జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక య్యాయన్నారు ఈ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన,జాతీయ స్థాయి లో కూడా రాణించాలని.పోటీతత్వం మంచి స్ఫూర్తితో ఈ ఏడాది నిర్వ హించే పోటీలలో సత్తా చాటాలనే లక్ష్యంతో విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. మేధస్సుకు పదును పెట్టడానికే వైజ్ఞానిక సదస్సులు దోహదపడతాయని తెలిపారు రోజురోజుకూ వాతావరణంలో కాలుష్యం పెరిగిపోతుందని దీనిని నియంత్రించకపోతే భావితరాలకు ముప్పు తలెత్తే అవకాశం ఉందని వీటిని ఎలా నియంత్రించాలనే అంశంపై విద్యార్థుల నుంచి వచ్చే సూచనలు మేలు చేకూరే విధంగా ఉన్నాయన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుంటూ నైపుణ్యాలను మెరుగు పరచుకుంటేనే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సాఫ్ట్వేర్, యాప్స్ అంటే ప్రాథమిక స్థాయిలో అవగాహన కలుగుతోందని.వీటితో నూతన ప్రాజెక్టులను ఎలా రూపొందించుకోవాలనే ఆలోచన శక్తి పెరుగుతోంద న్నారు. సృజన నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఈ ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. జిల్లా స్థాయి ప్రదర్శన నుంచి ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తూ. సైన్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని. జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలని, మేధస్సుకు పదును పెట్టడానికే విద్యా వైజ్ఞానిక సదస్సులు ఉపకరి స్తాయని, నేటి ఆధునిక పోకడలకు, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల ఆలోచన, విషయపరి జ్ఞానంపై తార్కిక వివేచన పెంచేలా సైన్స్ బోధన ఉండాలన్నారు. విద్యా ర్థుల్లోని సృజనాత్మకత వైపుణ్యా లను వెలికి తీయడానికే ప్రభుత్వం పోటీలు నిర్వహిస్తోందని, మంచి ప్రాజెక్టులను రూపొందించి బంగారు పతకాలు సాధించి జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాలన్నారు తరగతిగదికే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థుల ఆలోచన. విధానాన్ని పెంపొందించేందుకు పోటీలు దోహదపడతాయన్నారు. చిన్ననాటి నుంచే పర్యావరణంపై బాలబాలికలకు మంచి అవగాహన పెంపొందించుకు నేందుకు. మంచి పౌరులుగా ఎదిగేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. సమాజాభివృద్ధి, పర్యావరణ హితం, భవిష్యత్తు తరాలకు మేలు చేకూరేలా మంచి ప్రాజెక్టులను రూపొందించడంపై దృష్టి పెట్టాలన్నారు సైన్స్ ఫెయిర్ నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు పదేపదే చదవడం రాయడం కన్నా ఒకసారి ప్రాక్టికల్ గా చేస్తే ఆ యొక్క అంశం క్షుణ్ణంగా అర్థం అవుతుందన్నారు దీంతో ఆలోచన శక్తి పెరిగి నూతన ఆవిష్కరణలు రూపొందించే స్థాయికి ఎదుగుతారన్నారు తొలుత జిల్లా కలెక్టర్ నోబెల్ బహుమతి గ్రహీత భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పూల మాలల అలంకరించి పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు బాల శాస్త్ర వేత్తలు ఐదు అంశాలపై రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను ఆయన ప్రారంభించి ప్రాజెక్టులను పరిశీలించి బాల శాస్త్రవేత్తలను అభినందించారు అదేవిధంగా సైన్స్ ప్రాజెక్టులపై చిత్రీకరించిన రంగవల్లు లను ఆయన పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడిన తరువాత ఎంతో ప్రతిష్టాత్మకంగా అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో జిల్లా లోని 22 మండలాల నుంచి 110 ప్రాజెక్టులను ఈ ప్రదర్శనలో ఉంచా మన్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని. ఈ 110 ప్రాజెక్టులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లను ఎంపిక చేస్తామన్నారు. అత్యంత ప్రతిభ కనబర్చిన 10 ప్రాజెక్ట్ విద్యార్థులను రాష్ట్ర స్థాయికి సిఫారసు చేస్తామన్నారు పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి నాగమణి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రదర్శనలో పాల్గొంటార న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం ముక్కంటి, జిల్లా సైన్సు అధికారి జి.వి. ఎస్.సుబ్రహ్మణ్యం, డీసీఈబీ జిల్లా కార్యదర్శి బి. హనుమం తరావు, డీవైఈఓ పి. సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## టిడిపి ఓట్లు తొలగించేందుకు కుట్ర





పల్నాడు జిల్లా. వినుకొండ. ఫిబ్రవరి 16 (ప్రజా పాలన ప్రతినిధి): ఈపూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 2600 ఓట్లు తొలగించేందుకు వైసిపి నాయకులు కుట్ర చేస్తున్నారని, సక్రమమైన ఓట్లను తొలగిస్తే అటువంటి అధికారులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు హెచ్చరించారు. ఓట్ల తొలగింపు ప్రయత్నాన్ని ఖండిస్తూ గురువారం మండల టిడిపి అధ్యక్షులు తీరుమలశెట్టి బాలయ్య ఆధ్వర్యంలో ఈపూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ మండలంలో టిడిపి, టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించే ప్రయత్నం దుర్మార్గమని, అటువంటి ఓట్లు తొలగిస్తే మండల కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుని హక్కు అని, అక్రమంగా ఓట్లు తొలగిస్తే చట్ట పరంగా బాధ్యులు కాక తప్పదని అన్నారు.ఈ సందర్భంగా ఈపూర్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ధర్నా కార్యక్రమంలో మండలంలోని 18 పంచాయతీల టిడిపి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ ఆయినల కోటేశ్వరరావు,కాట%శీ% కోటేశ్వరరావు,సర్పంచ్ లు శ్రీనివాస్ రావు,మల్లిఖార్జున రావు,సుబ్బయ్య,యూనిట్ ఇంఛార్జి లు, వీరంజి నేయులు,శ్రీకాంత్,నాయకులు అబ్బూరి శ్రీని వసరావు,నూతక్కి వెంకయ్య, ఏడు కొండలు, ప్రశాంత్ మోషే,ప్రసాద్,కోటేశ్వర రావు, కసరా గడ్డ వెంకట రామయ్య,గంట ఆంజనేయులు,నాగేశ్వరావు, వెంకటేశ్వర రెడ్డి, కట్టా వేణు,రాఘవ య్యా, తది తరులు పాల్గొన్నారు.

## గాదెలపాలెం గ్రామ వైసిపి అధ్యక్షులు పంచాయతీ వార్డ్ మెంబర్ రత్నం యేసు టిడిపిలో చేరిక



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 16: హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన ఏర్పాటుచేసిన జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృస్థాయి సమావేశంలో గోకవరం మండలం గాదెలపాలెం గ్రామ వైసిపి అధ్యక్షులు పంచాయతీ వార్డ్ మెంబర్ ఇజ్జన యేసు రత్నం టిడిపి లో చేరారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువా వేసి తెలుగుదేశం పార్టీ లోకి సాదరంగా స్వాగతించారు. సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ ఈ రాష్ట్రంలో సైకో ప్రభుత్వం పోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తులే ఆ పార్టీని వదిలేస్తున్నారని దానికి నిదర్శనం గాదేల పాలెం గ్రామానికి చెందిన వైసిపి పార్టీ గ్రామ అధ్యక్షుడు పంచాయతీ వార్డు నెంబరు ఏసురత్నం అని అన్నారు. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గల్లా కృష్ణ, నియోజవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గల్లా రాంబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు యర్రం శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు 3000 పెన్షన్ ఇచ్చింది చంద్రబాబే



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 16: స్థానిక కాకినాడ రోడ్ లోని హెచ్ పి పెట్రోల్ బంక్ వక్కన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి కాకినాడ జిల్లా టిడిపి జ్యోతుల నవీన్ లకు విభిన్న ప్రతిభావంతుల సమస్యలను వివరించిన కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతు ల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర. ఈ సందర్భంగా అప్పన్నదొర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విభిన్న ప్రతిభవంతులకు 3000 పెన్షన్ వచ్చేదని అదే పెన్షన్ ఇప్పటికీ ఇస్తున్నారు తప్ప ఒక్క రూపాయి కూడా పెంచలేదని ధరలు మాత్రం అధికంగా పెంచి దివ్యాంగుల బతుకులలో చీకటి నింపారని గత ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు యూనిట్ కి రూపాయి 25 పైసలు వసూలు చేస్తే ఈ ప్రభుత్వంలో యూనిట్ మూడున్నర చేసి విద్యుత్తు బిల్లులు అధికంగా వచ్చాయని పెన్షన్ లు తొలగించుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాక్ లాగ్ పోస్టులు, వివాహ ప్రోత్సాహకాలు నిరుద్యోగులకు ఉపాధి కోసం ఇచ్చే బ్యాంకు రుణాలు ఈ ప్రభుత్వంలో మర్చిపోయిందని మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే విభిన్న ప్రతిభవంతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వేలంకలో దేవరమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వేంచేసియున్న ఎరికిరెడ్డి వంశస్థుల ఇలవేల్పు శ్రీ దేవరమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఎరికిరెడ్డి కుటుంబీకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల వేషాధారణలతో,తీన్మార్ డప్పులతో గ్రామ పుర వీధుల్లో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం,భజనలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు నాలుగు రోజులు పాటు నిర్వహించి ఐదవ రోజు భారీ స్థాయిలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో నాయకులు, గ్రామ ప్రజలు హాజరై అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దేవరమ్మ తల్లి చల్లని చూపుతో గ్రామ ప్రజల అందరూ సుభిక్షంగా ఉన్నారని, ఆ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఏటా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ,గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసామని తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా దేవరమ్మ తల్లి అమ్మవారు ప్రసిద్ధి చెందారని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని అందరికీ ఎటువంటి లోటుపాట్లు లేకుండా అమ్మవారి అన్న ప్రసాదం అందేలా అన్నదాన ఏర్పాట్లు చేశారు.

## గెలుపోటములను సమానంగా తీసుకోవాలి..: తల్లాడ ఎస్సై సురేష్




తల్లాడ, ఫిబ్రవరి 16 (ప్రజా పాలన న్యూస్): తల్లాడలోని లూర్దుమాత చర్చిలో వాలీబాల్ పోటీల విజేతలకు తల్లాడ ఎస్సై సురేష్ చేతుల మీదగా గురువారం బహుమతులను పంపిణీ చేశారు. లూర్దుమాత పాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. వారిలో గెలుపొందిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆయన చేతుల మీదుగా అందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ జడ్పిటిసి మూకర ప్రసాదు, నాయకులు పొట్టేటి బ్రహ్మారెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జి.వి.ఆర్), చార్లెస్, మధు, మోజేష్, రవి, చల్లనాగులు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| ఎన్.బందయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవెళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |
| తల్లాడ బాబురావు | వైరా | 9848236015 |
| ఈశ్వర్ రవితేజ పసుపులేటి | రూరల్ మధిర | 6305269141 |
| భుక్య శ్రీనివాస్ | బోనకల్ | 8688810293 |


## దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 16 ఫిబ్రవరి ప్రజాపాలన : దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితుల ఆశీస్సులు పొందారు. శ్రీ హనుమాన్ మందిర నిర్మాణానికి మతాలకతీతంగా స్పందించడం పట్లూరు గ్రామస్తుల ఐక్యతను గుర్తు చేస్తుందన్నారు. ప్రజలను నమ్మినవాడు నాయకుడవుతాడు. దేవుని నమ్మినవాడు భక్తుడు అవుతాడు అనడానికి నిదర్శనమే పట్లూరు గ్రామస్తుల ఐకమత్యమేనని అన్నారు. ఆలయ నిర్మాణ కమిటీకి ఎమ్మెల్యే ధనవంతు ఆర్థిక సహకారం రూ. 1,01,116 అందజేశారు. శ్రీ హనుమాన్ మందిర నిర్మాణ కమిటీ చైర్మన్ దేవరదేశి అశోక్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సహకరించడం విశేషం అని కొనియాడారు. దైవానుగ్రహం ఉండడం వల్లనే శ్రీ హనుమాన్ మందిర నిర్మాణానికి పునాది పడ్డదని వివరించారు. పూర్వజన్మ సుకృత ఫలంగా ఆలయ కమిటీ నిర్మాణానికి గ్రామస్తులు నన్ను చైర్మన్గా నియమించడం అభినందనీయుడనని చెప్పారు. భక్తులే స్వయంగా ఆలయానికి వచ్చి విరాళాలు అందజేయడం ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాదిరీగ శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ మధుకర్, మండల రైతు బంధు అధ్యక్షుడు నాయబ్ గౌడ్, పట్లూరు గ్రామ ఉపసర్పంచ్ మోయిజ్ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదానం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 16 ఫిబ్రవరి ప్రజాపాలన : రక్తదానంతో మరో ప్రాణానికి జీవం పోసిన వారవుతారని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సుభాన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తం దానం చేయవచ్చునని స్పష్టం చేశారు. రక్తం దానం చేసిన వారిలో శారీరకంగా ఎలాంటి మార్పులు జరగవని భరోసా కల్పించారు. రక్తం దానం చేసిన వారు ఇతరుల ప్రాణాలను రక్షించిన వారవుతారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుభాన్ రెడ్డి మాట్లాడుతూ యువకులందరము రక్తం దానం చేయాలనే సంకల్పముతో రక్తం దానం చేశామని వివరించారు. రక్తం దానం చేసినట్లయితే మళ్లీ రక్తం వస్తుందని స్పష్టం చేశారు. యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, దీపు, బిఆర్ హరితేజ్ ముదిరాజ్, ఎన్నేపల్లి షఫీ, తాండ్ర ప్రవీణ్, కెరెల్లి శ్రీనివాస్, ప్యాట గిరీష్ కొఠారి, కైల ఉపేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, కోటపల్లి సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రవీణ్, మోమిన్ కలాన్ కుర్దు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి తదితర బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటా**



వికారాబాద్ బ్యూరో 16 ఫిబ్రవరి ప్రజాపాలన : వాటర్ స్పోర్ట్స్ అకాడమీ (క్రీడ పాటశాలలో) ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆద్వర్యంలో 2023-24 విద్య సంవత్సరానికి ఆశ్రమ ఉన్నత పాటశాల బోయిన్ పల్లి నందు వాటర్ స్పోర్ట్స్ అకాడమీని ప్రారంబించడం జరిగిందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజి ఒక ప్రకటనలో తెలిపారు. కాయకింగ్, కినోయింగ్, సెయిలింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ నందు గిరిజన బాల బాలికలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ పాఠశాలలో 5వ తరగతి లో ప్రవేశానికి గాను విద్యార్థిని విద్యార్థులు ఎత్తు,బరువు,స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్,మెడిసిన్ బాల్ త్రో, 30మీ. ఫ్లయింగ్ స్టార్ట్, ఫ్లెక్సి బిలిటి, టెస్ట్ 800మీ. పరుగు పందెం పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా 5వ తరగతి లో ఇంగ్లీష్ మీడియం నందు 10 మంది బాలికలకు,10 బాలురకు ప్రవేశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశానికి గాను ఐ టి డి ఏ మైదాన ప్రాంత జిల్లాలకు సంబంధించిన బాల బాలికలు అర్హులని తెలిపారు. ఈ వాటర్ స్పోర్ట్స్ పాఠశాలలో శిక్షణ పొందు బాల బాలికలకు ప్రత్యేకమైన ఆహారం, వసతి ,స్పోర్ట్స్ దుస్తులు, షూస్ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది తెలిపారు. అసక్తి కలిగిన గిరిజన విద్యార్థులు 4వ తరగతి ఉతీర్ణులై 5వ తరగతి చదువుతున్న బాల బాలికలు రెండు (2) పాస్ పోర్ట్ సైజు పొటోలు ,బోన ఫైడ్ ,ఆదార్ కార్డ్ జీరాక్స్ సర్టిఫికేట్స్ తో ఈనెల 16 నుండి 23 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం నందు నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాల్సింగా తెలిపారు.ఇతర వివరాల కొరకు ఫోన్ నం. 8464006666 ను సంప్రదించగలరని ఆయన ఆ ప్రకటన తెలిపారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి: డియంహెచ్ఓ డా. మాలతీ



మధిర ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు బంజారా కాలనీలో రెండో విడత కంటి వెలుగు విజయవంతం చేయాలనికంటివెలుగు క్యాంపు మరియు ఒక ప్రవేట్ హాస్పిటల్ తనిఖీతెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ తరపున ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతీ మధిర టౌన్ లో బంజారా కాలనీలో ఎస్సి గర్ల్స్ హాస్టల్ జరుగుతున్న తెలంగాణ కంటి వెలుగు ప్రోగ్రాంను సడన్ గా విజిట్ చేసి సిబ్బంది ప్రజల కు అందించే సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కంటి వెలుగు ప్రోగ్రాం కు వస్తున్న కొంతమంది వయో వృద్దులను కంటి వెలుగు సేవలు యొక్క వివరాలను అడిగి తెలుసుకొని అవసరం ఐన కొంతమంది వృద్ధులకు విజన్ బట్టి దగ్గర చూపు దూరపు చూపు కంటి అద్దాలను డా. మాలతీ కంటి వెలుగు డా. బృందంచే అందించినారు.మధిర టౌన్ ఉన్న ఒక ప్రవేట్ హాస్పిటల్ ను క్లినిక్ సర్వీస్ లను ఆయా వైద్యులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం వైద్య అధికారులు మరియు పారా మెడికల్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి అని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర సివిల్ హాస్పిటల్ వైద్యులు డా. అనిల్ కుమార్ డా. వెంకటేష్ తెలంగాణ కంటి వెలుగు మధిర -2సెంటర్ డా. ప్రశాంత్ పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి కంటి వెలుగు సూపర్ వైజర్ మోక్షరాణి సీనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ వి కిరణ్ కుమార్ సీనియర్ పీపీ యూనిట్ ఎఎన్ఎమ్ లు తోట పద్మవతి పంతంగి సంధ్య డిఈఓ వేణు అప్తో మెట్రిస్టు తిరుమలరావు ఆశ కార్యకర్తలు ఇతర కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీటీసీ జోసఫ్..



తల్లాడ, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన నీలం రాము, శ్రావణీల వివాహం గురువారం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుకకు అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు తాళ్ల జోసెఫ్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డు మెంబరు షేక్ సైదామియా ఉన్నారు.

## నగర వ్యాపారవేత్త మల్లం శివ గణేష్ బాబుకు జాతీయస్థాయి అవార్డు




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):ఎకో ఫ్రెండ్లీ నివాసాలను నిర్మిస్తున్న నగర వ్యాపారవేత్త జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. మల్లం శివ గణేష్ బాబు ఇండో ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థను స్థాపించి ఈకో ఫ్రెండ్లీ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ఢిల్లీకి చెందిన ఓ సంస్థ యంగ్ సి ఈ ఓ ఆఫ్ ద ఇయర్ - 2022 తో పాటు మోస్ట్ ఇన్నోవేటివ్ అండ్ ఎకో ఫ్రెండ్లీ ప్రాజెక్ట్ ఆఫ్ ద ఇయర్ 2022 అవార్డులకు ఎంపిక చేసింది. గత నెల 21న దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో శివ గణేష్ బాబు అవార్డులను అందుకున్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ ఉద్యోగులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ బాబు మాట్లాడుతూ భారీ నిర్మాణాల వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని దీనిని గుర్తించిన తాము ఎకో ఫ్రెండ్లీ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అవార్డులు అందుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, అదే సమయంలో తనపై మరింత బాధ్యతలు పెంచిందని అన్నారు. భవిష్యత్తులో సైతం ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటూ ప్రకృతికి హాని చేయని విధంగా నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇండో ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శివాలయ ధ్వజస్తంభ కార్యక్రమానికి హాజరైన మల్లునందిని



బోనకల్, ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురంలో ఎల్ గ్రామంలో గురువారం శివాలయ ఆలయ ప్రతిష్ట, ధ్వజ స్తంభం కార్యక్రమానికి మధిర శాసనసభ్యులు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్ గోవిందా పురం సర్పంచ్ ఉమ్మినేని బాబు, యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్ బాబు, కోటేశ్వరరావు, రాహుల్, సాయి, కోసూరి ప్రవీణ్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు

తాండూర్ ప్రజాపాలన ప్రతినిధి తాండూర్ నియోజకవర్గం లోని విద్యార్థులకు తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను తాండూర్ నియోజకవర్గం స్వర్గంలోని విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు తెలంగాణ విద్యార్థి సంఘం నాయకులు ఆ సంఘం ఆధ్వర్యంలో పెట్టారు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని వ్యాసరచన పోటీలో పాల్గొని వ్యాసాలను రాశారు ఈ పోటీలలో మొదటి ప్రైజ్ ద్వితీయ తృతీయ ఉన్నాయని తెలిపారు ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా 17వ తేదీన జూనియర్ కాలేజీలో కేక్ కట్ చేసిన అనంతరం జరిగిన సమావేశంలో బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు .

## బాబాసాహెబ్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ, దిష్టి బొమ్మ దహనం



కోరుట్ల, ఫిబ్రవరి 16 ( ప్రజాపాలన ప్రతినిధి):బాబాసాహెబ్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం రోజున నిరసన తెలిపి , హమారా ప్రసాద్ దిష్టి బొమ్మ ను ఊరేగింపు చేసి దహనం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘల నాయకులు మాట్లాడుతూ హమారా ప్రసాద్ అనే వ్యక్తి విద్వేష పూరిత మాటలు, మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ ని హత్య చేసే వాడిని అని చెప్పే అహంకారం పూరిత ధోరణి నశించాలని భారత దేశ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన సరస్వం త్యాగం చేసిన మహానుభావుడు బాబాసాహెబ్, అయన ఆశయలను అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని హామర ప్రసాద్ ను వెంటనే ప్రభుత్వం కఠిన శిక్ష విధించాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ కు జాతీయ సేవరత్న అవార్డు

కోరుట్ల, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి):ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అంజలి మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానం సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, సీనియర్ రిపోర్టర్ కటుకం గణేష్ కు బుధవారం నాడు కరీంనగర్ లో నిర్వహించిన జాతీయ సేవారత్న అవార్డు ను మాజీ మంత్రివర్యులు, మంథిని నియోజకవర్గం శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు జగిత్యాల జిల్లాలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా రక్తదాన ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ ఇప్పటివరకు 4050 మంది కి రక్తదాతలతో రక్తదానం చేయించి అనేక మందికి ప్రాణదాతగా నిలిచి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలు అవార్డులు అందుకున్న సందర్భంగా జాతీయ సేవరత్న అవార్డుకు ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేస్తూ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న కటుకం గణేష్ కు బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మార్గదర్శి యూత్ నాయకులు లవంగ సాగర్ యువజన సంఘ నాయకులు సనావుద్దిన్, జాలా వినోద్, ఆనంద్, నాగరాజు, క్యాతం సృజన్, మహమ్మద్ అలీ, బాణాల శ్రీధర్, రాజశేఖర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## లోహిత బంగారం షాప్ ను ప్రారంభించిన శ్రీనివాస రెడ్డి..



తల్లాడ, ఫిబ్రవరి 16 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ పట్టణంలోని రింగ్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లోహిత జ్యుయలరీ మార్టును ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. మల్లవరం ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ షాపును ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు దంపతులు పొంగులేటికి తొలి బంగారాన్ని అమ్మి లాంఛనంగా ప్రారంభించారు. వ్యాపారంలో నమ్మకంగా ఉండి దినదిన అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, గణేశుల రవి, ఆపద వెంకట రామారావు, తమ్మలపల్లి రమేష్, సరికొండ అప్పలరాజు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, గోదుగునూరి లచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

## కేసిఆర్, సండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం



తల్లాడ, ఫిబ్రవరి 16 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలం పాతపినపాక గ్రామం లో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25లక్షలు, బీసీ భవన్ 25లక్షలు, సీసీ రోడ్లుకు నిధులు మంజూరు చేసిన సందర్భంగా, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో, సీఎం కెసిఆర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తెల్లపుట్ట స్వరాజ్యం,ఉ ప సర్పంచ్ వజ్రాల రామిరెడ్డి,సొసైటీ డైరెక్టర్ కాంపాటి జమలయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి నర్సింహా,ఉపాధ్యక్షులు ఎక్కిరాల ఆధార%శీ%, ఎక్కిరాల భూషణం, తాళ్లూరి శ్రీను, యాలద్రి, ముత్తయ్య, వెంకటి,గ్రామ యూత్ అధ్యక్షులు శశి కుమార్, రమేష్ ,ఎక్కిరాల వేణు పాల్గొన్నారు.

## కంటి వెలుగు దేశానికి ఆదర్శం కంటి వెలుగును విజయవంతం చేద్దాం: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



ఎర్రుపాలెం ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో పలు గ్రామాల్లో హాజరై తెలంగాణ ప్రభుత్వం హయాం లోనే గ్రామాల అభివృద్ధి ఎర్రుపాలెం మండలం లో కంటి వెలుగు, గ్రామాలలో సిసి రోడ్ల శంకుస్థాపన, పలు శు భకార్యాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎర్రుపాలెం మండలం జమలాపురం రైతు వేదికలో జరుగుతున్నటువంటి కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం జమలాపురంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఎర్రుపాలెం రైతులు సాగర్ నీళ్ల సమస్య వివరించగా తక్షణమే రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ సమస్యను వివరించడం జరిగింది, మంత్రివర్యులు వెంటనే స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది.అనంతరం బంజర గ్రామంలో నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారుఅనంతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఎర్రుపాలెం మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి నల్లమోతు విజయ్ కుమార్ తమ్ముడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మీనవోలు గ్రామంలో జరుగుతున్నటువంటి నరసింహారావు కుమారుని ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తాసిల్దార్ ఎంపీడీవో బి ఆర్ ఎస్ అధ్యక్షుడు పంబ శివ చావా రామకృష్ణ ఎంపీపీ శిరీష చిరంజీవి రామ్ కోటేశ్వరావు అప్పారావు పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలి



మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మధిర జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని జర్నలిస్ట ఐక్యతతో ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న మధిర జర్నలిస్టులు ఖమ్మం లో మంత్రి పువ్వాడ అజయ్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కి వినతి పత్రాలు అందజేసిన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు.మధిర నియోజకవర్గ కేంద్రంలో గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారం వెంటనే ప్రజాప్రతినిధులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు స్పందించి జర్నలిస్టుకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు వినతి పత్రాలు అందించారు. ఖమ్మం లోనే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను మరియు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు వారి క్యాంప్ ఆఫీసులకు వెళ్లి స్వయంగా జర్నలిస్టులు వినతి పత్రాలు అందించి అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రిగారు భట్టిగారు, కమల్ రాజు గారు సానుకూలంగా స్పందించారు తప్పనిసరిగా మధిర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తామని అభయం ఇచ్చారు. ప్రజా ప్రతినిధులను కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు అట్లూరి సాంభిరెడ్డి, కొంగర మురళి, దనిశెట్టి శ్రీనివాసరావు, మక్కెన నాగేశ్వరరావు, టీవీ9 కిషోర్, మిరియాల శ్రీనివాసరావు, రామోజీ యోగేష్, పాగి బాలస్వామి, జీవి, టీవీ5 నాగరాజు, చెరుకూరి వినోద్ ఉన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి






మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆత్కూరు గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు.క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే వ్యాధి నుండి బయటపడవచ్చు.ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ మనోరమఆతుకూరు గ్రామంలో కీర్తిశేషులు అబ్బూరి రామకృష్ణ జ్ఞాపకార్థం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణితో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఖమ్మంలోని గ్రేస్ సొసైటీ వారు జిల్లాలోని ప్రతి గ్రామంలో తిరుగుతూ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని క్యాన్సర్ వ్యాధికి సరైన టైంలో వైద్యం చేయించుకోవడం వలన వ్యాధి నుండి త్వరగా కోలుకోవాలని అన్నారు.రమ వైద్యశాల డాక్టర్ మనోరమ (గైనకాలజిస్ట్) మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలో గుర్తించటం వలన అపాయం తగ్గుతుందని, తగు జాగ్రత్తలు తీసుకుంటూ మందులు వాడటం చేయటం వలన క్యాన్సర్ నుండి బయట పడవచ్చు అని అన్నారు. గ్రేస్ సొసైటీ వారు అన్ని రకాల వ్యాధులకు ఉచిత సర్వీస్ చేస్తారని గ్రామ ప్రజలు ఉపయోగించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, యువజన నాయకులు అబ్బూరి రామన్ పాల్గొన్నారు.

# డప్పు కళను ప్రోత్సహించడమే లక్ష్యం

**జిల్లా లగోరి అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ తుప్ప ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 26 ఫిబ్రవరి ప్రజాపాలన : డబ్బుకళను ప్రోత్సహించడమే లక్ష్యంగా డప్పు దరువు పోటీలను నిర్వహించా నిర్వహిస్తున్నామని జిల్లా లగోరి అసోసియేషన్ అధ్యక్షుడు ది లైట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ తుప్ప ఆనంద్ అన్నారు. గురువారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో డప్పుదరువు పోటీలను నృత్య రూపంలో నిర్వహించారు. డప్పు దరువు పోటీలలో 9 జట్లు పాల్గొన్నాయన్నారు. ఒక్కొక్క జట్టులో కనీసం పదిమంది మాక్సిమం 20 మంది చొప్పున ఉన్నారని వివరించారు. ఖమ్మం, వరంగల్, గుంటూరు, నారాయణఖేడ్, మహబూబ్ నగర్, రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, నల్గొండ జిల్లాల నుండి డప్పు వాయిద్య కళాకారులు పాల్గొన్నారు. మొదటి రౌండ్ పోటీలకు నిర్దిష్ట సమయం 18 నిమిషాలు, రెండవ రౌండ్ పోటీలకు నిర్దిష్ట సమయం 15 నిమిషాలు మూడవ రౌండ్ పోటీలకు నిర్దిష్ట సమయం పది నిమిషాలు కేటాయించామని చెప్పారు. డప్పు వాయిద్య కళాకారుడు జడ్జ్ అందె భాస్కర్ మాట్లాడుతూ డప్పు దరువు పోటీలలో నాలుగు రకాల డప్పు వాయిద్యాలను నృత్య రూపంలో డప్పు వాయిద్యం చేశారని తెలిపారు. డప్పు వాయిద్యాలలో నాలుగు రకాలు ఉంటాయని వివరించారు. అవి పలక, పెద్ద డప్పు, చిన్న డప్పు, తకోరా. పలక డప్పు వాయిద్యంలో ధ్వని ఎక్కువగా వినిపిస్తుందని అన్నారు. ఈ వాయిద్యాన్ని ఊరేగింపులలో ఉపయోగిస్తారని వివరించారు. పెద్ద డప్పు వాయిద్యంలో వివిధ రకాల జాతరలు సంబరాలలో దీనిని వాడతారని స్పష్టం చేశారు. చిన్న డప్పు వాయిద్యంలో వాయిద్య పరిమాణం తక్కువగా ఉంటుందని అన్నారు. ఈ వాయిద్యం శ్రావ్యమైన శబ్దాన్ని ఇస్తుందన్నారు. తకోర వాయిద్యంలో వీధులలో చాటింపు కొరకు ఉపయోగించే వాయిద్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లగోరి అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ పెద్దింటి నవీన్ కుమార్, రాష్ట్ర లగోరి ఉపాధ్యక్షులు రాఘవన్ నాయక్, డప్పు కళాకారుడు డప్పు దరువు న్యాయమూర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక వంతెన నిర్మాణం చేసిన వార్డు కౌన్సిలర్



మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు మహాశివరాత్రి సందర్భంగా మడివల్లి టు మృత్యుంజయ స్వామి దేవాలయం లో నదిలో ప్రజల అవసరాల దృష్టిలో తాత్కాలిక వంతెన నిర్మాణం చేసిన వార్డు కౌన్సిలర్ పేర్కొన్నారు మహాశివరాత్రి సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆంధ్ర సరిహద్దు ప్రాంతం మడుపల్లి నుండి మధిర శ్రీ మృత్యుంజయ స్వామి వారి ఆలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించే శివరాత్రి వేడుకలకు వచ్చేవారికి వైరా నదిపై తాత్కాలికంగా నడిచేందుకు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి విద్యాలతా వెంకటరెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు శ్రీమతి తొగరు లక్ష్మి ఓంకార్, శ్రీమతి మేడికొండ కళ్యాణి కిరణ్ ఆధ్వర్యంలో తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసినందుకు ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. శాశ్వతమైన వంతెన ద్వారా మధిర మడుపల్లి లను కలిపేందుకు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి విద్యాలత వెంకటరెడ్డి తెలియజేశారు మడిపల్లి టు మృత్యుంజయ స్వామి దేవాలయం కు తాత్కారిక వంతెన ఏర్పాట్ను చేసిన వార్డుకౌన్సిలర్లకు అభినందనలు తెలిపిన మున్సిపాలిటీలో మడిపల్లిగ్రామంలో ప్రజలు అభినందనలు తెలిపారు.

## మున్సిపాలిటీ సిబ్బందికి మహాశివరాత్రి పండగ కునూతన వస్త్రం వితరణ



మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు మున్సిపాలిటీ సిబ్బందికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలు అందించి మహాశివరాత్రి పండుగ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు నూతన వస్త్రాలను అందజేసిన భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క ఈసందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు ది కీలక పాత్ర అని ప్రజలు ఆరోగ్యం తో జీవించడానికి వీరి సేవలు వెలకట్టలేనివి అని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మధిర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు



మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు ఇల్లందులపాడు గ్రామ సమీపంలో ఉన్న మధిర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు గుంతల తేలి ప్రమాదకరంగా ఉండడంతో స్పందించిన సబ్ రిజిస్ట్రార్ శీలం రామకిషోర్ రెడ్డి రోడ్డు మరమ్మత్తులు చేయించేందుకు శ్రీకారం చుట్టారుఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రోక్లైన్ తో రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి గుంతలను పూడ్చి వేయించారు. అదేవిధంగా పెద్దపెద్ద గుంతలలో మట్టి తోలించారు. అదే అదే విధంగా కార్యాలయానికి పక్కన ఉన్న డొంక రోడ్డుకు కూడా మరమత్తులు చేయించారు. దీంతో కక్షిదారులతోపాటు , రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్పందించిన సబ్ రిజిస్ట్రార్ ను పలువురు అభినందించారు

## నేత్రధానంతో యిద్దరు అంధులకు దృష్టి



మధిర ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ వరిధిలో గురువారం నాడువాస్తవ్యులు చల్ల వెంకటేశ్వర్లు ఈనెల ఆరో తేదీ మరణించగా, వారి కుమారుడు సుధాకర్, తండ్రి నేత్రాలను, వారి ఆశయం మేరకు, దానం చేసి, ఇరువురు కార్నియా అంధులకు చూపు నొసంగారు. ఈరోజు, పెద్దకర్మ సందర్భంగా,ప్రశంసా పత్రము, ముమెంటో, ఖమ్మం నేత్రనిధి బాధ్యులు మాధవరపు నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రామనాథం, జిల్లా ఆర్యవైశ్యసంఘం మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ల లక్ష్మీ నరసింహారావు చేతులు మీదుగా, సుధాకర్ కి అందచేశారు. నేత్రదానం విషయంలో అపోహలు, అనుమానాలు నాగేశ్వరరావు నివృత్తి చేస్తూ, సంబంధింత కర పత్రాలను పంచారు. నేత్రదానానికి అందరూ ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగా అప్పారావు, ఇరుకుళ్ల రాధాకృష్ణ, పల్లబోతు ప్రసాద్, కోనా ఈశ్వర్, సంగయ్య, చల్లా వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొని, నేత్రదానానికి మద్దతు తెలిపారు



## 'సార్' హిట్ అయితే మరిన్ని బహుభాషా సినిమాలు ఖాయం



తెలుగు సినిమా కు ఉన్న క్రేజ్ మరియు మార్కెట్ నేపథ్యంలో ఇతర భాషల హీరోలు తెలుగు సినిమా ల్లో నటించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అందులో భాగంగానే తమిళ సూపర్ స్టార్ విజయ్ వారసుడు సినిమా వచ్చింది.. అంతే కాకుండా శివ కార్తికేయన్ నటించిన ప్రిన్స్ వచ్చింది. రేపు ధనుష్ నటించిన సార్ కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ తమిళ హీరోలు తెలుగు మార్కెట్ నుండి భారీ వసూళు సాధించాలని ఆశ పడ్డారు. విజయ్ మరియు శివ కార్తికేయన్ లకు నిరాశ మిగిలింది. ఇప్పుడు అందరి చూపు ధనుష్ వైపు చూస్తున్నారు. సార్ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో మంచి బజ్ క్రియేట్ అయ్యే విధంగా ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ధనుష్ రెండు సార్లు హైదరాబాద్ వచ్చి సినిమాను ప్రమోట్ చేయడం జరిగింది.సార్ సినిమా ఎలాగూ తమిళనాట మినిమంగా వసూళ్లు నమోదు చేస్తుంది. హిట్ అయితే భారీగా వసూళ్లు రాబట్టడం ఖాయం. అయితే తెలుగు రాష్ట్రాల్లో మినిమం ఓపెనింగ్స్ కలెక్షన్స్ ను ఈ సినిమా ఫలితం తో సంబంధం లేకుండా రాబట్టాల్సి ఉంది. సినిమాకు చేసిన ప్రమోషన్ మినిమం కలెక్షన్స్ రాబట్టడం లో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయి.ధనుష్ సార్ సినిమా మంచి ఓపెనింగ్స్ రాబట్టి పాజిటివ్ టాక్ దక్కించుకుని లాంగ్ రన్ లో భారీ గా వసూళ్లు రాబడితే ముందు ముందు తెలుగు లో పర భాష హీరోలు పలువురు నటించే అవకాశాలు ఉన్నాయి. సార్ ఫలితం తారు మారు అయితే ముగ్గురు హీరోలు తెలుగు లో ప్రయత్నించి విఫలం అయ్యారు కనుక ఇప్పట్లో ఇతర భాషల హీరోలు తెలుగు లో సినిమా చేసేందుకు కాస్త వెనుకంజ వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలుగు తో పాటు తమిళంలో సినిమాలను చేయడం ద్వారా ఆ హీరోలకు అక్కడ ఉన్న క్రేజ్ కలిసి వచ్చి స్థానిక భాష లో భారీగా వసూళ్లు నమోదు అవ్వడం జరుగుతుంది. ఇక తెలుగు లో కూడా మంచి వసూళ్లు నమోదు చేసుకుంటే అదనం అన్నట్లుగా భావిస్తున్నారు.

## మెగా కనుసన్నల్లో తేజ్ విరూపాక్ష..!



మెగా ఫ్యామిలీ నుంచి వచ్చి హీరోగా సక్సెస్ అయిన సాయి ధరం తేజ్ ఈమధ్య కెరీర్ లో వెనకపడ్డాడు అన్న మాట వాస్తవమే అని చెప్పొచ్చు. మారుతి దర్శకత్వంలో వచ్చిన ప్రతి రోజు పండగే తర్వాత సోలో బ్రతుకే సో బెటర్ రిపబ్లిక్ రెండు సినిమాలు నిరాశ పరిచాయి. ముఖ్యంగా రిపబ్లిక్ సినిమా టైం లో సాయి ధరం తేజ్ కి యాక్సిడెంట్ అవడం దాదాపు కోమా స్టేజ్ నుంచి బయట పడటం లాంటివి కెరీర్ పై ఎఫెక్ట్ పడేలా చేశాయి. ఇక ప్రస్తుతం సాయి ధరం తేజ్ విరూపాక్ష సినిమా చేస్తున్నాడు. సుకుమార్ అసిస్టెంట్ కార్తీక్ దండు డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా టీజర్ సినిమాపై క్రేజ్ వచ్చేలా చేసింది.సుకుమార్ కథ అందించిన ఈ సినిమా సాయి ధరం తేజ్ కెరీర్ కు చాలా ఇంపార్టెంట్ అందుకే మెగా ఫ్యామిలీ కూడా ఈ సినిమాపై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమా అటు ఇటైతే తేజ్ కెరీర్ రిస్క్ లో పడే ఛాన్స్ ఉంది అందుకే మెగాస్టార్ చిరంజీవి కూడా విరూపాక్ష సినిమా విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. కథ విన్నప్పటి నుంచి చిరు తేజ్ సినిమాపై ఓ కన్ను వేసి ఉంచారని టాక్. సినిమా ఎలా వస్తుంది.. ఎలా తీస్తున్నారు అన్న విషయంపై కూడా చిరు ఫోకస్ చేస్తున్నారట.మేనల్లుడు కెరీర్ రిస్క్ లో పడకుండా తనకు ఈ సినిమా ఎలాగైనా హిట్ పడేలా చేసేందుకు మెగాస్టార్ కృషి చేస్తున్నారట. ఇక ఈ సినిమా తర్వాత ఎలాగు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో వినోదయ సీతం రీమేక్ లో కూడా సాయి ధరం తేజ్ నటిస్తున్నాడని తెలిసిందే. ఇక ఎలాగు ఆ సినిమాలో పవన్ ఉంటాడు కాబట్టి దాని రేంజ్ వేరేలా ఉంటుంది. ఎటొచ్చి విరూపాక్ష సినిమాతోనే హీరోగా సాయి ధరం తేజ్ సోలోగా హిట్ కొట్టాలని చూస్తున్నాడు. యాక్సిడెంట్ తర్వాత ఇదివరకు ఉన్నంత దూకుడుగా కనిపించని సాయి ధరం తేజ్ సినిమాలతో అయినా పూర్వ వైభవం తెచ్చుకుంటాడా లేదా అన్నది చూడాలి. విరూపాక్ష ఓ ప్రయోగాత్మక సినిమా కాబట్టి తప్పకుండా మంచి ఫలితం వస్తుందని భావిస్తున్నారు. సినిమాను ఈ ఏడాది సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేశారు. మళయాళ హీరోయిన్ సంయుక్త మీనన్ ఈ మూవీలో కథానాయికగా నటించింది.

## పవన్ వినోదయ సీతమ్ డైరెక్ట్ ఎటాక్..!



పవన్ కళ్యాణ్ ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ లో ఉన్నాడు. ఆ సినిమా కాకుండా హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ మరియు సాహో సుజీత్ దర్శకత్వంలో ఒక సినిమా ను చేయబోతున్నాడు. ఈ రెండు సినిమాల యొక్క పూజా కార్యక్రమాలు జరిగాయి. రెగ్యులర్ షూటింగ్ గురించి అప్డేట్ రావాల్సి ఉంది.ఆ మూడు సినిమాలు మాత్రమే కాకుండా తమిళంలో హిట్ అయిన వినోదయ సీతమ్ సినిమా యొక్క రీమేక్ లో కూడా పవన్ నటించబోతున్నాడు. ఫిబ్రవరి 14వ తారీకున ఆ సినిమా యొక్క పూజా కార్యక్రమాలు లాంచనంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా ఆ మధ్య ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరిగింది.కారణం ఏంటో తెలియదు కానీ సినిమా యొక్క పూజా కార్యక్రమాలు నిర్వహించలేదు. కొత్త తేదీని ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని కొందరు అంటూ ఉంటే మరి కొందరు మాత్రం వినోదయ సీతమ్ సినిమా యొక్క పూజా కార్యక్రమాలు లాంచనంగా నిర్వహించకుండా డైరెక్ట్ షూటింగ్ కు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

## బండ్లన్న కౌంటర్ వేసింది గురూజీకేనా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కు నటుడు నిర్మాత బండల్ గణేష్ వీరాభిమాని అన్నది తెలిసిందే.ఓ అభిమానిగా కాకుండా అరివీర భయంకరమైన భక్తుడిగా పవన్ నామ జపం చేస్తూ 'దేవరా.. పవరేశ్వరా..పవనేశ్వరా.. నా దేవరా..' అంటూ పవన్ పై తనకున్న అపారమైన భక్తిని ప్రతీ వేదికపై బండ్ల గణేష్ చాటుకుంటూ వార్తల్లో నిలుస్తూ వచ్చిన బండ్ల గణేష్ గత కొంత కాలంగా పవన్ కళ్యాణ్ కు దూరంగా వుంటూ వస్తున్నారు.ఆ మధ్య పవన్ కు బండ్ల గణేష్ దూరంగా వుండటానికి బలమైన కారణం త్రివిక్రమ్ అని వార్తలు వినిపించాయి. ఆ వార్తలని నిజం చేస్తూ బండ్ల గణేష్ దర్శకుడు త్రివిక్రమ్ పై నిప్పులు చెరిగిన ఓ ఆడియో నెట్టింట వైరల్ కావడం.. దాని గురించి అడిగితే ఆ ఆడియో టేప్ నాదే అందులోని మాటలు కూడా నావే అంటూ బండ్ల గణేష్ ఓపెన్ గా చెప్పి షాకిచ్చాడు.దీంతో పవన్ కు బండ్ల దూరం కావడం వెనక త్రివిక్రమ్ వున్నాడని అందరికి క్లారిటీ వచ్చేసింది.ఆ క్షణం నుంచి ఇండైరెక్ట్ గా త్రివిక్రమ్ పై పవన్ తో వున్న అనుబంధంపై బండ్ల గణేష్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు పెడుతూనే వున్నారు. బంధాలు శాశ్వతం కాదని ఎవరు ఎప్పుడు ఎలా మారతారో చెప్పలేం అంటూ వేదాంత ధోరణిలో బండ్ల పెడుతున్న పోస్ట్ లు గత కొంత కాలంగా నెట్టింట వైరల్ అవుతూనే వున్నాయి.ఇటీవల పవన్ కల్యాణ్ కొత్త సినిమాల పూజా కార్యక్రమాల్లోనూ బండ్ల కనిపించలేదు. దీనిపై ఇండైరెక్ట్ గా బండ్ల గణేష్ పోస్ట్ లు పెట్టడంతో అంతా పవన్ నుంచి పిలుపు రాలేదా బండ్లన్న అంటూ నెటిజన్ లు పవన్ అభిమానులు కామెంట్ లు చేశారు.తాజాగా బండ్ల గణేష్ పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. నేరుగా గురూజీ త్రివిక్రమ్ పై పంచ్ లు వేస్తూ బండ్లన్న కామెంట్ లు చేస్తున్నాడని అంతా వాపోతున్నారు. గత కొంత కాలంగా గురూజీపై ఇండైరెక్ట్ గా పోస్ట్ లు పెడుతున్న బండ్ల గణేస్ ఈ సారి డైరెక్ట్ గా తన గురించే అని అర్థమయ్యేలా పోస్ట్ లు పెట్టడం ఆసక్తికరంగా మారింది. మోసం చేయాలనుకునే వాడు మేధావిలా నటిస్తాడు.. వంచించాలనుకునేవాడు గురువులా నటిస్తాడు.. కానీ నిజాయితీగా ఉండేవాడు ఎప్పుడు భక్తుడు గానే పొగరుగా ఉంటాడు. అది మీకు నచ్చినా నచ్చకపోయినా..' అంటూ ట్వీట్ చేశాడు.అంటే తను పవన్ కోసం నిజాయితీగా ఓ భక్తుడిగానే పొగరుగా వుంటానని అంటూనే మోసం చేయాలనుకునే వాడు మేధావిలా నటిస్తాడు.. వంచించాలనుకునేవాడు గురువులా నటిస్తాడు' అంటూ త్రివిక్రమ్ ని ఉద్దేశించి బండ్ల గణేష్ సెటైర్ వేసినట్టుగా వుందని పవన్ కల్యాణ్ అభిమానులే చెబుతున్నారు. 'అంటే ఇప్పుడు త్రివిక్రమ్ గారు గురువుగానూ..మేదావి గానూ నటిస్తున్నారంటావ్' అని కామెంట్ లు చేస్తున్నారు. మరి ఈ కామెంట్ లపై బండ్లన్న ఏమంటాడో.

## ప్రభాస్ స్పీడ్ పెంచాల్సిందే..!



రాధే శ్యామ్ తర్వాత బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తో ఆదిపురుష్ సినిమా చేసిన ప్రభాస్ ఆ సినిమా అసలైతే ఈ ఏడాది సంక్రాంతికి రావాల్సి ఉన్నా గ్రాఫిక్స్ వర్క్ పెండింగ్ పడటంతో సినిమా రిలీజ్ వాయిదా పడింది. ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సలార్ అయినా పూర్తి అవుతుందా అంటే అది ఇంకాస్త పెండింగ్ ఉన్నట్టు తెలుస్తుంది.సలార్ తో పాటుగా మారుతితో రాజా డీలక్స్ షూటింగ్ లో కూడా పాల్గొంటున్నాడు ప్రభాస్. ఇదే కాకుండా నాగ్ అశ్విన్ ప్రాజెక్ట్ కె కూడా లైన్ లో ఉంది. నాలుగు సినిమాలు ఒకేసారి లైన్ లో ఉంచిన ప్రభాస్ స్పీడ్ పెంచాల్సిందే అని ఫ్యాన్స్ కోరుతున్నారు.రాధే శ్యామ్ లాస్ట్ ఇయర్ వచ్చింది. ఈ ఏడాది ఆదిపురుష్ కష్టమే అనేలా ఉంది. సలార్ లేదా మారుతి సినిమా రిలీజ్ అయ్యే ఛాన్స్ లు ఉన్నాయి. పోనీ రెండు సినిమాలు రిలీజ్ అవుతాయా అంటే మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని అలా చేసే ఛాన్స్ లేదు. అందుకే ప్రభాస్ సినిమాల విషయంలో ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రభాస్ స్పీడ్ పెంచితే తప్ప ఈ సినిమాలన్ని అనుకున్న విధంగా పూర్తి చేయడం కష్టమని భావిస్తున్నారు.అయితే ప్రభాస్ చేస్తున్న ప్రాజెక్ట్ లు అన్నీ ఒకదానికి మించి మరొకటి వస్తుంది. అలాంటిది తొందరపడితే అసలకే మోసం వచ్చే ఛాన్స్ ఉంటుంది. దాని వల్లే ప్రభాస్ తగినంత టైం తీసుకుంటున్నాడని అర్థమవుతుంది.అయితే మరీ లేట్ చేయడం వల్ల ఆ ఎఫెక్ట్ సినిమాల మీద పడుతుందని కూడా చెప్పొచ్చు. ప్రభాస్ లిస్ట్ లో ఆదిపురుష్ సలార్ రాజా డీలక్స్ ప్రాజెక్ట్ కె ఉన్నాయి. వీటితో పాటుగా సందీప్ వంగ డైరెక్షన్ లో స్పిరిట్ కూడా చేయాల్సి ఉంది. ఆ సినిమా 2024 లోనే స్టార్ట్ చేసి 2025లో పూర్తి చేసే అవకాశం ఉంది.ఇన్నాళ్లు పాన్ ఇండియా స్టార్ గా పిలిచిన ప్రభాస్ ని ప్రాజెక్ట్ కె తో పాన్ వరల్డ్ స్టార్ గా పిలుస్తారని అంటున్నారు. హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రాజెక్ట్ కె ని ప్లాన్ చేస్తున్నారు నాగ్ అశ్విన్. సినిమా బడ్జెట్ కూడా 500 కోట్ల దాకా పెడుతున్నారు కాబట్టి అందుకు తగినట్టుగానే అవుట్ పుట్ తీసుకొస్తారని చెప్పొచ్చు.

## నాని 'దసరా' చిన్నగా ఎక్కిస్తున్నారు.!



నేచురల్ స్టార్ నాని నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మీద నమ్మకం ఉంచి చాలా పెద్ద సాహసమే చేశాడని చెప్పొచ్చు. దసరా అంటూ వీరి కాంబినేషన్ లో వస్తున్న సినిమా హడావుడి మొదలైంది. మార్చి 30న రిలీజ్ ఫిక్స్ చేసిన ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన సాంగ్స్ అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక టీజర్ తో నాని ఊర మాస్ అవతార్ ఆడియన్స్ కి ఒక మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా ఉంది. దసరా తెలంగాణ బ్యాక్ డ్రాప్ తో పీరియాడికల్ మూవీగా వస్తుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో చిత్రయూనిట్ మంచి స్ట్రాటజీ ప్లే చేస్తుంది.సినిమా నుంచి ప్రతి సాంగ్.. టీజర్ ఇలా అన్నీ ఆడియన్స్ కు రీచ్ అయ్యేలా చేస్తుంది. ఇప్పటికే ధూం ధాం సాంగ్ సూపర్ అనిపించగా లేటెస్ట్ గా వాలెంటైన్స్ డే నాడు వచ్చిన ఓరి వారి నీది కాదుర పోరి సాంగ్ కూడా జనాలకు ఎక్కేలా చేశారు. సినిమా కథకు తగినట్టుగానే మ్యూజిక్ సాంగ్స్ అన్ని పర్ఫెక్ట్ గా ఉండేలా జాగ్రత్త పడినట్టు తెలుస్తుంది. నాని దసరా సినిమా ఆయన కెరీర్ లో హైయెస్ట్ బడ్జెట్ తో వస్తుంది. తప్పకుండా సినిమా ప్రేక్షకుల అంచనాల మేరకు ఉంటుందని అంటున్నారు.ఈ సినిమాలో నాని సరసన కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది. కీర్తీ సురేష్ పాత్రని ఇప్పటివరకు రివీల్ చేయలేదు. సినిమాలో ఆమె పాత్ర కూడా చాలా ఇంప్యాక్ట్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. అందుకే ఆ పాత్రని చాలా సీక్రెట్ గా ఉంచుతున్నారు. దసరా టీజర్ లో కూడా కీర్తి సురేష్ ని చూపించలేదు. ఇక సినిమాలో మాస్ ఆడియన్స్ కు కావాల్సిన అంశాలన్ని పుష్కలంగా ఉన్నట్టు అనిపిస్తుంది. కరెక్ట్ కథ పడితే మాత్రం దసరా మరో బ్లాక్ బస్టర్ బొమ్మగా మారే ఛాన్స్ ఉంది. సినిమా మీద భారీ నమ్మకంతో నాని కూడా లాస్ట్ ఇయర్ ఆర్.ఆర్.ఆర్ కె.జి.ఎఫ్ 2 తరహాలో ఈ ఏడాది తెలుగు పరిశ్రమ నుంచి దసరా ఉంటుందని అన్నారు. ఆ రేంజ్ అవుట్ పుట్ వచ్చింది కాబట్టే నాని అంత కాన్ఫిడెంట్ గా చెప్పాడని తెలుస్తుంది. సినిమా పై బజ్ కూడా అదే రేంజ్ లో ఉంది కాబట్టి నాని దసరా అనుకున్న విధంగా సక్సెస్ అందుకుంటుందో లేదో చూడాలి.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989